



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
డిసెంబరు 4, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




## పుష్ప-2 టికెట్ ధరలపై స్టే ఇవ్వలేం

ప్రభుత్వమే అనుమతి ఇచ్చినప్పుడు మేమేం చేయగలం?..

అర్ధరాత్రి బెనిఫిట్ షోలతో పిల్లల పరిస్థితి ఏంటి?

ప్రభుత్వ భూములు తీసుకుని ఏం రాయితీలు ఇస్తున్నట్లు?

పది మందితో సినిమాకు వెళ్తే 8 వేల ఖర్చా? : హైకోర్టు

కౌంటర్ దాఖలుకు నిర్మాతకు ఆదేశం.. విచారణ 17కు వాయిదా



## మద్యం ధరలు పెంచేది లేదు!

స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. బీఆర్ఎస్ హయాంలో ఏటా పెంపు

ఇప్పుడూ ఆ విధానాన్నే అనుసరించాలంటూ ఉత్పత్తిదారుల ఒత్తిడి

త్రిసభ్య కమిటీ సిఫారసు చేసినా అంగీకరించని సర్కారు

### రెండుసార్లు కేంద్రమంత్రిగా

# ఎన్ని నిధులు తెచ్చారు?

**కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్.. 6 నెలలు అభివృద్ధి పనులు ఆపుతాం.. నిధులు తెస్తారా!?**

కేంద్రం నుంచి లక్షన్నర కోట్లు తెస్తే సన్మానం చేస్తాం

ఆ నిధులన్నీ హైదరాబాద్ అభివృద్ధికే ఖర్చు చేస్తాం

నగర ప్రగతికి మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తాం

బీఆర్ఎస్, బీజేపీలు తమ ప్రణాళికలను దానికి ఇవ్వాలి

అడ్డుకోవాలని చూస్తే ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు

ఎంత విష ప్రచారం చేసినా సర్కారు ఆదాయంలో వృద్ధి

ఒక్క రియల్ ఎస్టేట్ ఆదాయమే 29 శాతం పెరిగింది

అప్పులు, తప్పులు తప్ప బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

న్యూయార్క్, టోక్యో స్థాయిలో ఫ్యూచర్ సిటీ: రేవంత్

హైదరాబాద్‌లో రూ.7 వేల కోట్లతో పనులకు శ్రీకారం



హైదరాబాద్, డిసెంబరు 3 : "గుజరాత్‌కు నరేంద్ర మోదీ గిఫ్ట్ సిటీ తీసుకుపోయిండు. తెలంగాణకు మీరు ఏం గిఫ్ట్ తీసుకొచ్చారు!? రెండోసారి కేంద్ర మంత్రి అయ్యారు. రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారు!? హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణకు రూ.35 వేల కోట్లు కావాలి. మీరు ఎన్ని నిధులు తెస్తారు!? హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపునకు రూ.7 వేల కోట్లు కావాలి. కేంద్రం నుంచి మీరు ఎన్ని నిధులు తెస్తారు? రీజనల్ రింగ్ రోడ్డుకు, రేడియల్ రోడ్లకు రూ.50 వేల కోట్ల నిధులు కావాలి!? కేంద్రం నుంచి మీరు ఎన్ని తెస్తారు!? కిషన్ రెడ్డీ.. మీరు నిధులు తెస్తారా!? గుజరాత్‌కు వలస వెళతారా!? తేల్చుకోండి" అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. లక్షన్నర కోట్ల రూపాయలతో హైదరాబాద్ అద్భుతమైన నగరంగా మారుతుందన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తే ఇక్కడి ప్రజలకు ఉపాధి పెరుగుతుందని తాము ప్రయత్నిస్తుంటే.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఏడాది పాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్డు వద్ద ఏర్పాటు చే సిన 'హైదరాబాద్ రైజింగ్' సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ మహా నగర అభివృద్ధి లక్ష్యంగా రూ.7000 కోట్లతో చేపట్టిన వివిధ పనులను ఆయన ప్రారంభించారు. 'కిషన్ రెడ్డి మూసీలో పండుకోనీ, మునగనీ కానీ.. మూసీ ఎంత దుర్భరంగా ఉందో ప్రధానిని ఒక్కసారి తీసుకొచ్చి చూపించగలరా'!? అభివృద్ధికి నిధులు ఇప్పించగలరా అని సూటిగా నిలదీశారు. మూసీ ఒడ్డున ఒక్కరోజు నిద్ర చేయడం కాదని, నది నడిబొడ్డున రోజూ కుటుంబంతో ఉంటే

(మిగతా 2వ పేజీలో)



### రెరాతో 'బిల్డ్‌నౌ'

# అనుసంధానం

మొబైల్ ఆధారిత సైట్ తనిఖీ యాప్

ఐదు నిమిషాల్లో డ్రాయింగ్‌ల పరిశీలన

10 రోజుల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్

రాష్ట్రంలో వ్యాపారానుకూల వాతావరణం

'రియల్ ఎస్టేట్'లో హైదరాబాద్ టాప్

'బిల్డ్‌నౌ' ఆవిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, డిసెంబరు 3 : భవనాల డ్రాయింగ్‌లను పరిశీలించాలంటే రోజుల తరబడి ఎదురుచూడాలి.. 'ఆక్యుపెన్సీ' కావాలంటే సుదీర్ఘకాలం వేచి చూడాలి.. ఎక్కువ అంతస్తుల (హై రైజ్) భవనాల డ్రాయింగ్‌ల ఆమోదం కోసమైతే నెలల తరబడి నిరీక్షించాలి.. దరఖాస్తు చేసుకోవడం నుంచి, ఫీజు చెల్లించడం వరకు ఎన్నో ఇబ్బందులు.. వీటన్నింటికీ పరిష్కారం చూపుతూ భవన నిర్మాణాల అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం టీజీబీపాస్ స్థానంలో 'బిల్డ్‌నౌ' అనే కొత్త ఏకీకృత ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. బిల్డ్‌నౌ ఆవిష్కరణ సందర్భంగా మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

(మిగతా 2వ పేజీలో)

# రాష్ట్రాల కోరికలన్నీ తీర్చలేం

నాలుగేళ్లుగా అవే వాదనలను వింటున్నాం.. ఇది అంతులేని కథగా మారుతోంది

జాతీయ ప్రయోజనాల రీత్యా.. ముందుకు రాకుంటే ప్రాజెక్టును పక్కనపెడతాం

గోదావరి-కావేరీ నదుల అనుసంధానంపై కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి, దేబశ్రీ ముఖర్జీ

పోలవరం నుంచి అనుసంధానం చేపట్టాలి: ఏపీ

హైదరాబాద్, డిసెంబరు 3 : జాతీయ ప్రయోజనాలను ప్రామాణికంగా చేసుకొని గోదావరి-కావేరీ నదుల అనుసంధానానికి రాష్ట్రాలు ముందుకు రావాలని, ఈ క్రమంలో రాష్ట్రాల కోరికలన్నీ తీర్చలేమని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ స్పష్టంచేశారు. మంగళవారం నదుల అనుసంధానంపై న్యూఢిల్లీలో జరిగిన జాతీయ నీటి అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) పాలకమండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా, ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్, అంతరాష్ట్ర విభాగం చీఫ్ ఇంజనీర్(సీఈ) ఓరుగంటి మోహన్‌కుమార్, గోదావరి బేసిన్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రమణ్యం ప్రసాద్.. ఆంధ్రప్రదేశ్ నుంచి చీఫ్ ఇంజనీర్(సీఈ-హైడ్రాలజీ) రత్నకుమార్, పలు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేబశ్రీ ముఖర్జీ మాట్లాడుతూ.. గోదావరి-కావేరీ అనుసంధానంతో 148 టీఎంసీల జలాలను మాత్రమే తరలిస్తామని.. రాష్ట్రాలు కోరుకుంటున్నట్లు నీళ్లిస్తే..



జలాలు మిగలవని పేర్కొన్నారు. "గోదావరి-కావేరీలో ఇచ్చిన వాటాతో సంతృప్తి చెంది, ముందుకు వ చ్చి, ప్రాజెక్టుకు సమ్మతి తెలపండి. నాలుగేళ్లుగా అవే వాదనలను వింటున్నాం. ఈ ప్రాజెక్టు వ్యవహారం అంతులేని కథలాగా

(మిగతా 2వ పేజీలో)

# పౌరసరఫరాల శాఖకు 'స్కోచ్' అవార్డు

ఏడాదిలో శాఖ పనితీరులో అద్భుతమైన పురోగతి

కమిషనర్ చౌహాన్‌ను అభినందించిన మంత్రి ఉత్తమ్






# రెండుసార్లు కేంద్రమంత్రిగా ఎన్ని నిధులు తెచ్చారు?



ఆయనకు అక్కడి ప్రజల బాధలు అర్థమవుతాయని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తేలేదని మండిపడ్డారు. పైగా మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తప్పుబట్టారు. "గుజరాత్ మెట్రోకు, చెన్నై మెట్రోకు నిధులు ఇచ్చారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఎందుకు ఇవ్వరు!? మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా పునరావాసం కోసం రూ.25 వేల కోట్లు ఖర్చవుతుంది. ఇక్కడి పేదలకు పట్టా ఉన్నా లేకపోయినా అపార్టుమెంట్లు కట్టించి ఇస్తాం. ఇందుకు రూ.10 వేల కోట్లు ఖర్చవుతుంది. ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద ఈ పది వేల కోట్ల రూపాయలు కిషన్ రెడ్డి తెప్పించగలరా!? హైదరాబాద్‌లో ఫ్లై ఓవర్లు, రీజనల్ రింగ్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్లు, ఔటర్ నుంచి రేడియల్ రోడ్లకు లక్షన్నర కోట్ల వ్యయం అవుతుంది. ఇందుకు కేంద్రం నుంచి కిషన్ రెడ్డి ఎన్ని ని?ధులు ఇప్పించగలరు? నితిన్ గడ్కరీ దగ్గర మన ప్రతిపాదనలు పెండింగులో ఉన్నాయి. మీరు ఎన్ని నిధులు ఇప్పిస్తారు!?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కిషన్ రెడ్డికి, బీజేపీకి ఒక అవకాశం ఇస్తామని, ఆరు నెలలపాటు తమ అభివృద్ధి పనులను ఆపుతామని, ఈలోగా ఆయన ప్రధానిని తీసుకొచ్చి.. మూసీ ప్రాజెక్టును చూపించి పనులకు కావాల్సిన నిధులను ఇప్పించాలని సవాల్ చేశారు. ఫ్యూచర్ సిటీ కాకుండా ఒక్క హైదరాబాద్ నగరాభివృద్ధికే రాబోయే నాలుగేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చవుతుందని, ఆ నిధులను మోదీ నుంచి తెస్తే పరేడ్ గ్రౌండ్‌లో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి మీకు సన్మానం చేస్తానని అన్నారు.

### హైదరాబాద్ అభివృద్ధికి మంత్రివర్గ ఉప సంఘం

స్వచ్ఛమైన గాలి, నీటితో పరిశుభ్రమైన నగరంగా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల స్థాయిలో నిలబెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతోందని, మూసీ పునరుజ్జీవం, మురికి వాడల ప్రజలకు ఇళ్లు, వారికి ఉపాధి లక్ష్యంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించామని సీఎం రేవంత్ తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. దీని ముందుకు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతోపాటు మేధావులు కూడా వచ్చి హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించి పాలసీ డాక్యుమెంట్లు సమర్పించవచ్చని సూచించారు. నిర్మాణాత్మక సలహాలకు తాము వ్యతిరేకం కాదన్నారు. కానీ, ఇద్దరూ గూడుపుఠాణీగా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

### రియల్ ఆదాయం పెరిగింది

తెలంగాణ ఆదాయంలో 60 శాతం హైదరాబాద్ నుంచే వస్తుందని, గత ఆరు నెలల్లో 29 శాతం రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఎంతమంది ఎంత విష ప్రచారం చేసినా.. రియల్ ఎస్టేట్ ఆదాయం పడిపోయిందని ప్రచారం చేసినా వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు.

### 50 వేల ఎకరాలతో అద్భుత నగరం

ఫ్యూచర్ సిటీని 40 నుంచి 50 వేల ఎకరాలతో ఏర్పాటు చేస్తామని, రీజనల్ రింగు రోడ్డు, ఔటర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు రేడియల్, ఇన్నర్ రింగ్ రోడ్లు వస్తాయని, దాంతో అభివృద్ధి పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. న్యూయార్క్, టోక్యో నగరాల స్థాయిలో ఫ్యూచర్ సిటీ రాబోతోందన్నారు. ఢిల్లీ, కోల్ కతా, ముంబై, చెన్నై, బెంగళూరు సమస్యలతో సతమతం అవుతున్నాయని, కాలుష్యం, ట్రాఫిక్, వర్షం నీటి ప్రవాహంతో అక్కడి ప్రజలు అల్లాడిపోతున్నారని, వాటన్నిటి కంటే హైదరాబాద్ అత్యుత్తమ స్థానంలో ఉందని చెప్పారు. విశ్వ నగరాల స్థాయికి చేరడానికి కాంగ్రెస్ హయాంలో ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలో 250 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తున్నామని, కూరలు, పండ్లు, మాంసం నిల్వకు ఇక్కడ కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భాగ్యనగర అభివృద్ధితో సమాంతరంగా ఫ్యూచర్ సిటీ పనులు జరుగుతాయని చెప్పారు.

### వరద నివారణకు నీటి సంపులు

గతంలో పెద్ద వర్షం వస్తే రాజ్ భవన్ నుంచి అనేక ప్రాంతాలు నీటిలో మునిగిపోయేవని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ హైదరాబాద్ అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. అందుకే, నగరంలో వరద నీరు నిల్వ ఉండే 141 పాయింట్లను గుర్తించామని, అక్కడ వర్షపు నీటిని నిల్వ చేసి, తర్వాత వినియోగించేలా లక్షల లీటర్ల సామర్థ్యంతో భారీ నీటి సంపులు (వాటర్ హార్వెస్టింగ్ బెడ్స్) నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలో జరిగిందేనన్నారు.

### కాలుష్యరహిత హైదరాబాద్.. మా కానుక: డిప్యూటీ సీఎం భట్టి

భవిష్యత్తు తరాలకు కాలుష్యం లేని హైదరాబాద్‌ను కానుకగా ఇవ్వనున్నామని, కాలుష్య పరిశ్రమలను ఔటర్ అవతలకు తరలిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంతోపాటు ఇతర చోట్ల 300పైగా మురికి వాడలు ఉన్నాయని, ఇక్కడి ప్రజలకు మెప్మా పథకం ద్వారా వడ్డీలేని రుణాలు ఇప్పిస్తామని చెప్పారు. ప్రపంచంలోని అనేక నగరాల్లో నదులను జీవ నదులుగా మలచుకోవడం ద్వారా అభివృద్ధి జరిగిందని, అలాగే, మూసీ పునరుజ్జీవంలో భాగంగా గోదావరి జలాలను ఇక్కడ పారిస్తామని చెప్పారు. పరిశుభ్రమైన వాతావరణం, కలుషితం కానీ పర్యావరణం లక్ష్యంగా హైదరాబాద్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాలుష్యరహిత నగరంగా మార్చడానికే ఈవీ వెహికల్స్‌కు రాయితీలు ఇస్తున్నామని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని, మూసీ పునరుజ్జీవం ద్వారా ఇక్కడి ప్రజలకు మెరుగైన ఉపాధి అవకాశాలు దొరుకుతాయని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# పుష్ప-2 టికెట్ ధరలపై స్టే ఇవ్వలేం

**ప్రభుత్వమే అనుమతి ఇచ్చినప్పుడు మేమేం చేయగలం?..**

**అర్థరాత్రి బెనిఫిట్ షోలతో పిల్లల పరిస్థితి ఏంటి?**

**ప్రభుత్వ భూములు తీసుకుని ఏం రాయితీలు ఇస్తున్నట్లు?**

**పది మందితో సినిమాకు వెళ్తే 8 వేల ఖర్చా? : హైకోర్టు**

**కౌంటర్ దాఖలుకు నిర్మాతకు ఆదేశం.. విచారణ 17కు వాయిదా**

**పుష్ప-2తో స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని మరో పిటిషన్**

హైదరాబాద్, డిసెంబరు 3 : దేశవ్యాప్తంగా క్రేజ్ సంతరించుకున్న పుష్ప–2 టికెట్ ధరలను భారీగా పెంచడంపై తక్షణం స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. టికెట్ ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వమే స్వయంగా అనుమతిస్తే తామేం చేయగలమని ప్రశ్నించింది. అయితే కుటుంబంతో సినిమాకు వెళ్లాలంటే అవుతున్న ఖర్చుపై ఆందోళన వ్యక్తం చేసింది. పది మంది సినిమాకు వెళ్తే రూ.8 వేలు ఖర్చవుతోందని వ్యాఖ్యానించింది. అర్ధరాత్రి, తెల్లవారు జామున ప్రదర్శిస్తున్న బెనిఫిట్ షోలకు పిల్లలు వెళ్తే వారికి వచ్చే అనారోగ్యం పరిస్థితేంటని ప్రశ్నించింది. ప్రభుత్వ భూములు తీసుకుని నిర్మించిన థియేటర్లు, ఆస్పత్రులు రాయితీలు ఇస్తామని ఒప్పందాలు చేసుకుని వాటిని అమలు చేయడం లేదని వ్యాఖ్యానించింది. పుష్ప–2 సినిమా టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడంతోపాటు అర్ధరాత్రి ఒంటి గంటకు, తెల్లవారు జామున 4 గంటలకు ఆరు, ఏడు షోల ప్రదర్శనకు అనుతివ్వడం అక్రమమని, ప్రభుత్వానికి ఆ అధికారం లేదని పేర్కొంటూ చందానగర్‌కు చెందిన సతీశ్ కమాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది పి.శ్రీనివాసరెడ్డి వాదనలు వినిపిస్తూ.. టికెట్ రేట్లపై అదనంగా వసూళ్లకు అనుమతినివ్వడం అక్రమమని తెలిపారు. పెంచిన ఆదాయం దానధర్మాలకు ఇవ్వడం లేదని, నిర్మాత జేబుల్లోకి వెళ్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో చలి ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో అర్ధరాత్రి, తెల్లవారు జామున అదనపు షోలు ప్రమాదకరమని పేర్కొన్నారు.

### నిర్మాత నష్టపోకుండా ఉండాలనే..

మైత్రీ మూవీస్ తరఫున న్యాయవాది వాదిస్తూ చాలా ఎక్కువ బడ్జెట్ పెట్టి తీసిన సినిమా అని, నిర్మాత నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కొద్దిరోజులపాటు ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందని తెలిపారు. బెనిఫిట్ షోలు కేవలం అభిమానుల కోసం మాత్రమేనని చెప్పారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా మైత్రీ మూవీసకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, పుష్ప–2 సినిమా ద్వారా స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని, సమాజానికి చెడు సందేశం ఇస్తున్న సినిమాను అడ్డుకోవాలంటూ సికింద్రాబాద్‌కు చెందిన సరారపు శ్రీశైలం అనే వ్యక్తి హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య.. సెన్సార్ బోర్డు అనుమతి ఇచ్చిన తర్వాత సినిమాను అడ్డుకోవాలని కోరడం ద్వారా పిటిషనర్ కోర్టు టైం వృథా చేశారంటూ జరిమానా విధించారు. ఈ జరిమానా ఎంత అనేది తెలియజేస్తామని, దీనిని అక్రమ రవాణా బాధితులు, మహిళలు, పిల్లల కోసం ఖర్చు పెట్టాలని పేర్కొన్నారు. కేవలం టీజర్ చూసి ఊహించుకుని చివరి నిమిషంలో సినిమా అడ్డుకోవాలని పిటిషన్ వేయడం సమంజసం కాదని, సినిమాను అడ్డుకుంటే నిర్మాత, డైరెక్టర్ తీవ్రంగా నష్టపోతారని వ్యాఖ్యానించారు.

## మద్యం ధరలు పెంచేది లేదు!

### స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబరు 3 : ధరలు పెంచాలంటూ మద్యం ఉత్పత్తిదార్లు ఒత్తిడి తెస్తున్నా, మద్యం అమ్మకాల నుంచి ఆశించినంత ఆదాయం రాకున్నా.. మద్యం ధరలు పెంచటానికి రాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఈ మేరకు ధరల పెరుగుదల ఇప్పట్లో ఉండబోదని స్పష్టం చేసింది. ధరలు పెంచాలంటూ త్రిసభ్య కమిటీ నివేదిక ఇచ్చినా.. ప్రభుత్వం తిరస్కరించినట్టు తెలిసింది. సాధారణంగా, రాష్ట్రంలో మద్యం ధరలు ఏటా పెరుగుతూ ఉంటాయి. ధరల పెంపు కోసం ప్రత్యేకంగా ఓ కమిటీ కూడా ఉంది. హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో విశ్రాంత ఐఏఎస్, సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ ఇందులో సభ్యులుగా ఉన్నారు. ప్రతీ రెండేళ్లకోసారి ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో మద్యం ధరలను, ఇక్కడ మద్యం తయారీ కంపెనీల కమీషన్లను అధ్యయనం చేస్తుంది. పెంపు ఎంతమేరకు ఉండాలనేది ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. రాష్ట్రంలో మద్యం ధరలు పెంచాలని నాలుగు నెలల క్రితమే ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. బీర్ల ధరలు రూ.20 చొప్పున, ఇతర మద్యం ధరలు 700 మి.లీ.లకు రూ.30–40 చొప్పున పెంచాలని సిఫారసు చేసినట్టు సమాచారం. మరోవైపు,2024–25 ఆర్థిక సంవత్సరంలో మద్యం విక్రయాల ద్వారా రూ.25,617 కోట్ల ఆదాయాన్ని సముపార్జించాలని ప్రభుత్వం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు డిసెంబరు తర్వాత ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది. ఇప్పటి వరకూ వచ్చిన ఆదాయం.. లక్ష్యానికి రూ.2 వేల కోట్ల దూరంలో ఉందని అధికారవర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో, ధరలు 5–10 శాతం పెంచినా.. లక్ష్యం సాధించడంతోపాటు అదనంగా రూ.5 వేల కోట్లు సమకూరే అవకాశాలున్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వానికి మద్యం ధరలు పెంచే ఆలోచన లేదని స్పష్టమవుతోంది.

# రాష్ట్రాల కోరికలన్నీ తీర్చలేం

మారింది. పరిస్థితి ఇలా ఉంటే ఈ ప్రాజెక్టులో ముందుకు పోలేం. రాష్ట్రాలు ముందుకు రాకపోతే ప్రాజెక్టును పక్కనపెట్టాల్సి ఉంటుంది. అయితే.. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అన్ని రాష్ట్రాలతో ఈ నెలాఖరులోపు ప్రత్యక్ష విధానంలో సమావేశం ఏర్పాటు చేసి, ఏకాభిప్రాయం సాధించాలని ఎన్‌డబ్ల్యూడీఏను ఆదేశించారు. ఆ తర్వాత టాస్క్‌ఫోర్స్ సమావేశంలో, అన్ని రాష్ట్రాల కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇక రాష్ట్రాల భూభాగంలో లోపల ఏమైనా లింకులుంటే.. ఎన్‌డబ్ల్యూడీఏ నుంచి సహకారం అందిస్తామని, కేంద్ర జలశక్తి అనుమతులు ఇప్పిస్తామని వివరించారు. ఈ సందర్భంగా కర్ణాటక జలవనరుల శాఖ అధికారులు మాట్లాడుతూ గోదావరి–కావేరీలో కేవలం తాగునీటికే కేటాయింపులు చేశారని, రాష్ట్రంలో కరువు పీడిత ప్రాంతాలున్నాయని, సాగునీటిని కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. గోదావరి–కావేరి అనుసంధానంలో భాగంగా చేపట్టిన బెడ్తి–వార్దా లింక్‌ను బయటకి తేవాలని, రాష్ట్రం లోపల చేపట్టే ప్రాజెక్టుగానే దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలు మాత్రం గోదావరి–కావేరీ అనుసంధానం ప్రాజెక్టు పరస్పర అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశామని, రాష్ట్రాల సమ్మతి తీసుకొని, సత్వరం ప్రాజెక్టును చేపట్టాలని కోరాయి. గోదావరి–కావేరీ అనుసంధానం ప్రాజెక్టును పోలవరం నుంచి చేపట్టాలని ఏపీ చీఫ్ ఇంజనీర్ రత్నాకర్ ఈ సందర్భంగా ఎన్‌డబ్ల్యూడీఏను కోరారు. ప్రస్తుత ప్రాజెక్టు డీపీఆర్ 14 ఏళ్ల క్రితం సిద్ధం చేసిందని, ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా తమ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం నుంచి గోదావరి–కావేరీ అనుసంధానంపై అధ్యయనం కూడా పూర్తయిందని, పోలవరం–కృష్ణా–పెన్నార్–కావేరీ లింక్ పేరిట దీన్నిచేపట్టాలని కోరింది. దీనిపై దేబశ్రీ ముఖర్జీ స్పందిస్తూ.. పోలవరం నుంచి గోదావరి–కావేరీ లింక్‌ను చేపట్టే ప్రసక్తే లేదని, నదుల అనుసంధానం అనేది అన్ని రాష్ట్రాలను కలుపుకొని ముందుకు సాగే ప్రాజెక్టు అని, రెండు రాష్ట్రాల మధ్య(తమిళనాడు–ఏపీ) దీన్ని చేపట్టలేమని, అవసరమైతే రాష్ట్రం లోపల ఇంట్రా(రెండు బేసిన్‌ల మధ్య) చేపడితే సహకారం అందిస్తామని స్పష్టంచేశారు.

### గోదావరి-కావేరీలో 50% వాటా ఇవ్వాలి: తెలంగాణ

గోదావరి–కావేరీ అనుసంధానంలో తరలించే 148 టీఎంసీల్లో 74 టీఎంసీలను తమకు కేటాయించాలని తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కేంద్రాన్ని కోరారు. దీనిపై అక్టోబరులో లేఖ రాశామని ఆయన చెప్పగా.. తమకు చేరలేదని ఎన్‌డబ్ల్యూడీఏ అధికారులు బదులిచ్చారు. దాంతో ఆ లేఖలోని అంశాలను వివరిస్తూ.. తమ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. గోదావరి–కావేరీ అనుసంధానంలో వాటాగా వచ్చే నీటిని సమ్మక్క బ్యారేజీ పరిసరాల్లో కాకుండా లోయలు ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా గొట్టిముక్కల ఎగువన రెండు రిజర్వాయర్‌లను నిర్మించాలని, అక్కడి నుంచి నీటిని వాడుకోవడానికి వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాల పంపిణీపై ట్రైబ్యునల్ విచారణ చేపడుతున్నందున, నీటి వాటాలు తేలిన తర్వాతే నాగార్జునసాగర్ రిజర్వాయర్‌ను గోదావరి–కావేరీ లింక్‌లో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా వినియోగించుకోవాలని డిమాండ్ చేశారు. 83 మీటర్ల ఎత్తుతో ఉన్న సమ్మక్క బ్యారేజీలో 83–87 మీటర్ల మధ్యలో నీటిని నిల్వ చేసి, ఆ మధ్యలో ఉన్న నీటిని మాత్రమే గోదావరి–కావే రీ అనుసంధానంలో తరలించాలని, 83 మీటర్ల కింద నిల్వ ఉన్న నీటిని ముట్టుకోరాదని, అక్కడ సీతమ్మ ప్రాజెక్టు కింద 70 టీఎంసీలు, సమ్మక్క కింద 50 టీఎంసీలు, దేవాదుల కింద 38 టీఎంసీలు కలుపుకొని, 158 టీఎంసీల అవసరం ఉంటుందని.. ఈ వినియోగానికి రక్షణ కల్పించాలని కోరారు.

## రెరాతో 'బిల్డ్‌నౌ' అనుసంధానం

ఆయన కొత్త వ్యవస్థ గురించి వివరించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రస్తుత వ్యవస్థలో (టీజీబీపాస్) డ్రాయింగ్‌ల పరిశీలనకు రోజుల తరబడి సమయం పడుతుందని, హైరైజ్ భవనాల డ్రాయింగ్‌ల విషయంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఆధునిక సాంకేతికతతో పనిచేసే బిల్డ్‌నౌ ద్వారా వినియోగదారులకు సులభతరమైన సేవలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రజలకు అంతరాయం లేని సేవలను అందిస్తామని తెలిపారు. బిల్డ్‌నౌ ద్వారా దేశంలోనే అత్యంత వేగంగా 5 నిమిషాల్లో డ్రాయింగ్ పరిశీలన పూర్తి అవుతుందన్నారు. దరఖాస్తులోనే జీవో నిబంధనలు తెలుసుకునేందుకు మూడు భాషల్లో (తెలుగు, ఆంగ్లం, ఉర్దూ) ఏఐ ఆధారిత సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నూతన విధానంలో నాన్ హైరైజ్ భవనాల ఆమోదానికి పట్టే సమయం 21 నుంచి 15 రోజులకు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ సమయాన్ని 15 నుంచి 10 రోజులకు తగ్గించామని చెప్పారు. మొబైల్ ఆధారిత సైట్ పరిశీలన యాప్ అందుబాటులోకి వస్తుందన్నారు. అధికారులు లేఅవుట్ నుంచే ఫొటోలు అప్‌లోడ్ చేయొచ్చని, సెట్‌బ్యాక్, రోడ్డు వెడల్పు వంటి రియల్‌టైం డేటాను అప్‌లోడ్ చేయడానికి అనుమతిస్తున్నామని తెలిపారు. కొత్తగా అమలు చేసే అప్లికేషన్‌ను రెరాతో అనుసంధానం చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపార వృద్ధికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని వెల్లడించారు. నూతన వ్యవస్థపై ఆర్కిటెక్ట్‌లు, ప్రభుత్వ అధికారులు, కాలనీల సంఘాల పెద్దలకు రాబోయే రెండు నెలల్లో శిక్షణ ఇస్తామని చెప్పారు. పురపాలక శాఖ ప్రగతి నివేదికను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియాకు వివరించారు. 60 శాతానికి పైగా జనాభా పట్టణాలు, నగరాల్లోనే ఉన్నారని తెలిపారు. ఈ శాఖకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీన్ని స్వయంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయ విభేదాలు ఎన్ని ఉన్నా రాష్ట్ర అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వం తీసుకున్న విధానాలను మాత్రం ఆపబోమన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పని చేస్తోందని చెప్పారు. రూ.250 కోట్లకు పైగా ఆదాయం ఉన్న సంపన్నులు దేశంలోనే అత్యధిక (467) మంది హైదరాబాద్‌లోనే ఉన్నారన్నారు. తర్వాత స్థానంలో బెంగళూరు ఉందని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని.. అత్యధికంగా తీసుకుంటున్న గృహ రుణాలే దీనికి నిదర్శనమని వెల్లడించారు. ఐటీలో 9.7 లక్షల మంది నిపుణులు పని చేస్తున్నారని, దీనివల్ల ప్రపంచ స్థాయి కంపెనీలు వాటి కార్యకలాపాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుంటున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో కార్యాలయాల లీజు కోసం 34 మిలియన్ చదరపు అడుగుల స్థలం కావాలని, ఉద్యోగులకు మరో 1.30 లక్షల ఇళ్లు అవసరమవుతాయని తెలిపారు. టీజీబీపాస్ ద్వారా ఇచ్చిన భవన నిర్మాణ అనుమతులకు రూ.750 కోట్ల ఆదాయం లభించిందన్నారు. రాష్ట్రంలో పురపాలక సంచాలకుల ఆధ్వర్యంలో 24 శాతంగా ఉన్న పచ్చదనాన్ని 33 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రిచెప్పారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కేసు.. వైదొలగిన సీజేఐ

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంలో నియామకాలకు సంబంధించిన వివాదాల ప్యానెల్ కేసు విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా వైదొలిగారు. సీజేఐ ఈ పిటిషన్ నుంచి తప్పుకోవడంతో.. ఇది మరో బెంచ్‌కు వెళ్లనుంది. అయితే వచ్చే ఏడాది జనవరి 6వ తేదీన విచారణ మొదలుకానుంది. ఈ ప్యానెల్‌లో ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని గతంలో సర్వోన్నత న్యాయస్థాన రాజ్యాంగ ధర్మాసనం ఆదేశించింది. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం అనేది పారదర్శకంగా జరగాలన్నదే తమ అభిప్రాయం అని ఆ టైంలో కోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రత్యేక చట్టాన్ని పార్లమెంటు ఆమోదించేంత వరకు.. ఈ కమిటీ అమలులో ఉంటుందని ఆ సమయంలో స్పష్టం చేసింది. కానీ.. కొన్ని నెలలకే కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద రీతిలో ఓ నిర్ణయం తీసుకుంది. సీజేఐ స్థానంలో ఓ కేంద్ర మంత్రిని ప్రధాన మంత్రి ఈ ప్యానెల్‌కు కేటాయించారు. ఈ మేరకు సీఈసీ బిల్లును శీతాకాలం సమావేశాల్లో ప్రతిపక్షాలు లేకుండానే ఆమోదింపజేసుకున్నారు. ఈ నిర్ణయంపై ప్రతిపక్షాలతో పాటు కొన్ని సంఘాలు సుప్రీం కోర్టులో సవాల్ చేశాయి. ఈ పిటిషన్‌ను నాడు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆ బెంచ్‌లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ఉండడం గమనార్హం. ఇక ఆ సమయంలో కేంద్రానికి నోటీసులు జారీ చేస్తూ.. మధ్యంతర ఆదేశాలు కూడా జారీ చేసింది ఈ ధర్మాసనం. అయితే.. సీఈసీ బిల్లు వివాదాన్ని పట్టించుకోకుండానే.. కేంద్రం ఇద్దరిని కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లుగా నియమించింది. ఇక.. ప్రస్తుత పరిస్థితుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా సీజేఐగా ఉండడంతో ఈ కేసు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

## పౌరసరఫరాల శాఖకు 'స్కోచ్' అవార్డు

హైదరాబాద్, డిసెంబరు 3 : తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలశాఖకు 2024 సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మకమైన 'స్కోచ్' అవార్డు రావటం అభినందనీయమని ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. వినూత్న ఆలోచనలతో వాతావరణ సమాచార పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పంట ఉత్పత్తులు నష్టపోకుండా చర్యలు తీసుకున్నందుకుగాను ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. ఏడాదిలో పౌరసరఫరాలశాఖ పనితీరులో అద్భుతమైన పురోగతిని సాధించినట్లు తెలిపారు. మంగళవారం పౌరసరఫరాల భవన్‌లో సమీక్ష నిర్వహించడానికి వచ్చిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేతులమీదుగా డీఎస్ చౌహాన్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ డీఎస్ చౌహాన్, డైరెక్టర్ ప్రసాద్‌ను మంత్రి అభినందించారు. సమీక్ష అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడినప్పుడు పౌర సరఫరాల కార్పొరేషన్ అప్పు రూ.4,747 కోట్లు ఉంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 58,623 కోట్ల అప్పుల్లోకి తీసుకెళ్లిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రూ.11,608 కోట్ల అప్పు తీర్చిందని పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జిగా మన్మోహన్.. ఆమోదించిన కేంద్రం

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించిన అనంతరం రాష్ట్రపతి ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్‌ను భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడం సంతోషంగా ఉంది' అని ఆయన పేర్కొన్నారు. కాగా నాలుగు రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్‌మోహన్‌ను సుప్రీంకోర్టు జడ్జిగా నియమించాలని కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కొలీజియం సమావేశమై జస్టిస్ మన్‌మోహన్ పేరును సిఫారసు చేసింది. ఇక సుప్రీంకోర్టులో మొత్తం జడ్జిల సంఖ్య 34 కాగా.. ప్రస్తుతం 32 మందే ఉన్నారు. మాజీ సీజేఐ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లీల పదవీ విరమణతో ఈ రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. మన్మోహన్ సుప్రీం న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకారం చేస్తే.. సర్వోన్నత న్యాయస్థానంలో సీజేఐతో జడ్జిల సంఖ్య 33కు చేరనుంది. జస్టిస్ మన్‌మోహన్ డిసెంబరు 17, 2009లో ఢిల్లీ హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న ఢిల్లీ సీజేగా పదోన్నతి పొందారు.

## అలకవీడిన శిందే.. హోంను వదిలేసేందుకు సై

కుదిరినట్లు తెలిసింది. బీజేపీకి 22, శివసేనకు 12, ఎన్సీపీకి 10 మంత్రి పదవులు దక్కనున్నాయి. కీలకమైన ఆర్థిక శాఖతో పాటు డిప్యూటీ స్పీకర్ తమకే ఇవ్వాలన్న ఎన్సీపీ డిమాండ్‌ను బీజేపీ అంగీకరించినట్లు సమాచారం. ఈ రోజు ఉదయం 10గంటలకు ముంబైలోని విధానసభ సెంట్రల్ హాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు పార్టీ శాసనసభాపక్ష నేతను ఎన్నుకుంటారు. శాసనసభాపక్ష నేతగా ఫడణవీసను ఎన్నుకుంటారని, ఆయనే సీఎంగా ప్రమాణం చేస్తారని సమాచారం. రేపు సాయంత్రం 5 గంటలకు ముంబై ఆజాద్ మైదానంలో కొత్త సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ప్రమాణం ఉంటుంది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మర్రిపై చౌకబార్ వాఖ్యలు చేయడం సిగ్గుచేటు

**మల్కాజ్గిరి లో కాంగ్రెస్ దుకాణం బంద్....**

**ఉనికి కాపాడుకునేందుకే ఎమ్మెల్యే పై విమర్శలు**

**రియల్ ఎస్టేట్ పేరుతో మోసాలు చేసేవారు, డివిజన్లో వసూలు చేసేవారు కూడా ఎమ్మెల్యేని విమర్శిస్తారా**

**విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ కార్పొరేటర్లు**



వార్త మిర్రర్, మల్కాజ్ గిరి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పనిచేస్తున్న మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని బి ఆర్ఎస్ కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్ , మీనా ఉపేందర్ రెడ్డి, శాంతి శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడచిన సంవత్సరం నుండి ఎమ్మెల్యే ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి అనుచరులు, కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తమ డివిజన్ అభివృద్ధి కోసం అధికారులకు వినతి పత్రాలు అందజేస్తే దానిని ట్రోల్ చేయడం కాంగ్రెస్ నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నామని సునీత యాదవ్ తెలిపారు. ఇందిరా నెహ్రూ నగర్ లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎన్నికల ముందే ఎమ్మెల్యే తో కలిసి కేటీఆర్ కు విన్నవించామని పరిష్కారం అయ్యే సమయానికి తమ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడం పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి గతంలో తమ ప్రభుత్వ పాలనలోనే మల్కాజ్గిరి అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధి చేశారని విషయం మర్చిపోయి మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. గడచిన ఐదేళ్లలో ఎమ్మెల్యే నిధులను నియోజకవర్గానికి వినియోగించకుండా వెనక్కి పంపిన ఘనత మైనంపల్లి దే అన్నారు. మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిచిన నాటినుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత విభాగం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాడని తెలిపారు. చెప్పుడు మాటలు విని మైనంపల్లి ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే ట్రైలర్ మాత్రమే చూపిస్తున్నారని రాబోయే నాలుగేళ్లలో కాంగ్రెస్ నాయకులకు సినిమా చూపించి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని తెలిపారు. సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ మాట్లాడుతూ వసుల్లరాయుళ్లను, రియల్ ఎస్టేట్ పేరుతో మోసాలు చేసేవారిని వెంటపెట్టుకొని మైనంపల్లి రాజకీయం చేయడం అతడికే నష్టమన్నారు. కోర్టు పరిధిలో ఉన్న స్థలంలో తప్పుడు అనుమతులు తీసుకొని తీసుకున్నవారు, డివిజన్లో వసూళ్లకు పాల్పడేవారు తమ గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు ఉన్న బహిరంగంగా చర్చకు రావాలని తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మల్కాజిగిరి లో రాజకీయాలు విపరీత ధోరణి లో నడుస్తున్నాయని దయచేసి అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేసి అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. ప్రజలు వేసిన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కి సరైన గౌరవం ఇవ్వకుండా ఆయనపై బురద జల్లుతున్నారని ఇది మంచి సంప్రదాయం కాదని కాంగ్రెస్ నాయకుల మాటలు విని అధికారులు గెలిచిన ఎమ్మెల్యే కి సహకారం అందించడంలేదని ఇది మంచి పద్ధతి కాదని అధికారులను హెచ్చరించారు. నాయకులు పార్టీలకతీతంగా ప్రజల కోసం పోటీ పడి పనిచేయాలి కానీ అభివృద్ధిని అడ్డుకోకూడదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు ప్రజల కోసం పనిచేయకూడదా అని ప్రశ్నించారు.ఎవరు అడ్డుకున్నా, అధికారులు సహకరించకున్నా తాము మాత్రం ప్రజల కోసం పని చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉంటే అందులో 118 నియోజకవర్గాలలో సుమారు 10 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని కానీ కేవలం మల్కాజ్గిరి కి నిధులు కాంగ్రెస్ నేతలు ఆపుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ మల్కాజ్గిరిలో దశాబ్ద కాలంగా నెరవేరని అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాడని దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వాజ్పేయి నగర్,బొల్లారం, గౌతమ్ నగర్ ఆర్ యు బి ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. దమ్మ్ముంటే మల్కాజిగిరి అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకన్న, మేకల రాము యాదవ్, ఏకే మురుగేష్, జగదీష్ గౌడ్, రావుల అంజయ్య ,డోలి రమేష్, ఢిల్లీ పరమేష్ ,అమిన్ ఉద్దీన్, భాగ్యానందరావు, ఉపేందర్ రెడ్డి, వంశీ ముదిరాజ్ ,ఉస్మాన్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ మైన్స్ అండ్ ఇసుక లారీ అసోసియేషన్ రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించిన: ప్రొఫెసర్ కోదండరాం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి(గణేష్ సాగర్) : తెలంగాణ మైన్స్ & ఇసుక లారీ అసోసియేషన్ ఓవర్ లోడ్ పై నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర సదస్సు పోస్టర్ను ఆవిష్కరించిన, ప్రొఫెసర్ కోదండరాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుర్వి దామోదర్ గౌడ్. లీగల్ అడ్వైజర్ వెన్నపూజ పరశురాజ్ ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్. సుర్వి లింగస్వామి గౌడ్ , ప్రధాన కార్యదర్శి తుమ్మల పవన్ కళ్యాణ్ రెడ్డి, కార్యదర్శి జక్కల వెంకటేశ్ యాదవ్. నూలి రఘునాథరావు సుర్వి రవి గౌడ్ సుర్వి మల్లేష్ గౌడ్,, మేకల మహేందర్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది



## విద్యార్థులకు శుచి-శుభ్రత తో కూడిన భోజనాన్ని అందించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాట్లవాయి కాంప్లెక్స్ పరిధిలోని మధ్యాహ్న భోజన నిర్వాహకుల యొక్క సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అధ్యక్షతన నిర్వహించడమైనది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీపతి రాఘవులు మండల విద్యాధికారి రాయికల్ హాజరై మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వికటించి, విద్యార్థులు అస్వస్థకు గురైనటువంటి సందర్భంగా, ఉన్నతాధికారులు, ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం మెనూ విధానం పాటించాలని, కిచెన్ షెడ్డు వద్ద శుభ్రత పాటించాలని, బియ్యంలో ఎలాంటి రాళ్లు రాకుండా, పురుగులు రాకుండా, శుభ్రపరచి బాగా కడిగిన తర్వాతనే వండాలని, కూరగాయలు నాణ్యమైన వాటినే కొని వంట చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు శుచి-శుభ్రత తో కూడిన భోజనాన్ని అందించాలని, భోజనం వడ్డించేటప్పుడు చేతులు శుభ్రంగా ఉండే విధంగా ఉండాలని, వడ్డించే ఆవరణ శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. ఇట్టి సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని మధ్యాహ్నం నిర్వహాకులతో పాటు, సిఆర్పి సత్యనారాయణ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాయికల్ ప్రభుత్వ బాలికల, ఉర్దూ పాఠశాలలో నేత్ర వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, ఉర్దూ పాఠశాలలో ఆర్ బిఎస్ కే మరియు జిల్లా అందత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో 362 మందికి కంటి వైద్య పరీక్ష నిర్వహించి, దృష్టిలోపం ఉన్న 17 మంది విద్యార్థులను గుర్తించి వారికి త్వరలో జిల్లా అందత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ చేస్తామని నేత్రాధికారి కే తిరుపతి తెలిపారు. ఆర్ బిఎస్ కే డాక్టర్ కే రేవతి, ఏఎన్ఎం జ్యోతి, ఫార్మసిస్ట్ గౌతమి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 అబద్ధాలు.. 66 మోసాలతో ప్రజలను మోసం చేసింది - శ్రీరాములు అందెల

**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**

**ఎన్నికల ముందు సబితా ఇంద్రారెడ్డి చేసిన శంకుస్థాపన పనులను వెంటనే పూర్తి చేయాలి**

**కుల సంఘాలను మోసం చేసిన సబితా ఇంద్రారెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి**



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 3 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై ఈరోజు మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పత్రికా సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధులు గంగాపురం వెంకట్ రెడ్డి సునీత రెడ్డి మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడిచిన హామీలు అమలుపరచడం లేదని 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు 4000 రూపాయలు, ఆడపడుచులకు తులం బంగారం, రుణమాఫీ చేస్తానని చెప్పి 50 శాతం రైతులకు కూడా రుణమాఫీ చేయకపోవడం, ఆడబిడ్డలకు నెలకు 2500 రూపాయలు, రైతు భరోసా 15 వేల రూపాయలు, అవ్వ తాతలకు 4000 రూపాయల పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్ ఇలా ఎన్నో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని అలాగే ప్రజల తరఫున పోరాడుతామని హెచ్చరించారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పై శ్రీరాములు చార్జిషీట్ ను విడుదల చేశారు ఎలక్షన్ల ముందు హడావిడిగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారని, దొంగ జీవోల ద్వారా గ్రీన్ జోన్ మరియు ఓపెన్ జోన్ ఎత్తివేస్తామని కాలనీవాసులను నమ్మించి ఓట్లు దండుకున్నారని గుర్తు చేశారు. కుల సంఘాలకు అన్ని మండలాలలో అన్ని మున్సిపాలిటీలో స్థలాలు ఇస్తానని, ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తామని శంకుస్థాపనలు చేసి నమ్మించి మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు మహేశ్వరం నియోజకవర్గానికి సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే పూర్తిచేయాలని లేనిపక్షంలో ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మిద్దె సుదర్శన్ రెడ్డి, పిట్ట ఉపేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ సంతోష్, మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మండల అధ్యక్షులు మాధవచారి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మూర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3 : ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రాయికల్ పట్టణం లో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. చిరు వ్యాపారులకు 10 లక్షల స్ట్రీట్ వేండర్ చెక్కులను పంపిణీ చేశారు. 24మహిళా సంఘాలకు 2కోట్ల 20 లక్షల ఇందిరా మహిళా శక్తి చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు, సబ్బులు, సేఫ్టీ కిట్స్ అందజేశారు. ఉత్తమ పారిశుద్ధ కార్మికులకు అవార్డు అందజేసి శాలువా తో సన్మానించారు. రాయికల్ మున్సిపల్ ఆద్వర్యం లో మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. 8 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు.అనంతరం నూతన పురపాలక సంఘం కార్యాలయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణం లో 2 కోట్ల 93 లక్షల బకాయి బిల్లులు చెల్లించడం జరిగింది. 2 కోట్ల 88 లక్షలు నిధులతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి..1 కోటి 30 లక్షలు నిధులతో ఇంకా పనులు చేయాల్సి ఉంది. 2 కోట్ల 20 లక్షలు బ్యాంక్ లింకేజి రుణాలు మంజూరు. స్ట్రీట్ వెండర్ లకు మంచి అవకాశం, తక్కువ వడ్డీ రుణాలు తో మహిళ లు వ్యాపారం లో రాణించాలి. ఏకకాలం లో 18 వేల కోట్ల రుణ మాఫీ. రైతు బంధు నిదులు కూడా త్వరలో విడుదల చేస్తారు. కేజీబీవీ అదనపు తరగతులకు 4 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఇటిక్యాల మూటపల్లి గ్రామాలకు 13 లక్షల చొప్పున సైన్స్ ల్యాబ్ మంజూరు అయింది. ఇటిక్యాల కు పల్లె దవాఖాన మంజూరు. రాయికల్ రామాజీ పెట్,మహిత పూర్ రాయికల్ నూతన కల్వర్టుల నిర్మాణం పూర్తి చేశాం. ప్రజల డబ్బు ప్రజలకు సక్రమంగా అభివృద్ధి కార్యక్రమాలకి వెచ్చించడం ప్రజా ప్రతినిదులు భాధ్యత. వచ్చే 4 ఏండ్ల లో ముఖ్యమంత్రి తో కలిసి పనిచేసి రాయికల్ అభివృద్ధికి కృషి చేస్తా. ప్రజా ప్రభుత్వం లో విద్య వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మొర హనుమండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, కమిషనర్ జగదీశ్వర్, ఎమ్మార్వో ఖయ్యూమ్, కౌన్సిలర్ లు మ్యకల కాంతా రావు, అనురాధ, సువర్ణ, అన్వారి బేగం, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, మోహన్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

**ఎంఎస్ఎఫ్ కొమ్ము శేఖర్ మాదిగ, పల్లెర్ల సుధాకర్ మాదిగ**




సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖబర్దార్...తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు హెచ్చరించారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఎం ఎస్ ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ..30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ ను వర్గీకరణను వ్యతిరేకించే స్వార్ధపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగ ను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం,ముఖ్యమంత్రులు,వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా,కుల,విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరెడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు.మందకృష్ణ మాదిగ మీద ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,సీనియర్ నాయకులు దుప్పెల్లి అనిల్ మాదిగ,సామ్రాట్ అజయ్ మాదిగ,విజయ్ మాదిగ,కొల హరీష్ మాదిగ, కూర్పటి ఆంజనేయులు మాదిగ,కనకపూడి మహేందర్ మాదిగ,రమేష్ మాదిగ,ప్రణయ్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ,శాల్మీయ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను అదాని, అంబానీలకు దోచి పెడుతున్న మోడి సర్కార్

**ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ విజయోత్సవాలు**

**అమలు కాని ఆరు గ్యారెంటీలు**

**రైతు భరోసా, రుణమాఫీపై స్పష్టత లేదు**

**సీపీఎం మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**







మిర్యాలగూడ డిసెంబర్ 3:-( వార్త మిర్రర్ ప్రతినిధి) : కేంద్రంలోని మోడి సర్కార్ దేశ ప్రజల సంక్షేమం కోసం కోసం అదానీ, అంబాని సంక్షేమం కోసం మాత్రమే పని చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని బృందావన్ ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడుతూ అదానీ, అంబాని దేశ ప్రజల సంపదను దోచి పెడ్తున్నారని ఆరోపించారు. సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ పెద్దలకు అదాని గ్రూప్ భారీగా ముడుపులు ముట్టజెప్పిందని అమెరికా కోర్టులో కేసు నమోదైందని అన్నారు. అదాని వ్యవహారం దేశానికి అప్రతిష్టగా మారిందన్నారు. అదాని అవినీతి, అక్రమాలపై పార్లమెంటు విపక్ష సభ్యులు నిలదేస్తున్న దీనిపై ఇప్పటీకి ప్రధాని మోడి నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా విజయోత్సవాలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ స్పష్టతలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా ఏ పథకాన్ని సరిగా అమలు చేయడం లేదన్నారు. హైడ్రా, మూసీ వంటి వాటిని తీసుకొచ్చి ప్రజల సమస్యలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. హైడ్రాను తీసుకొచ్చి అక్రమంగా పేదల ఇండ్లను కూల్చడం సరైందికాదని, మూసీ నది ప్రక్షాళన చేయాల్సిందే కాని 15వేల పేదల ఇండ్లను కూలగొట్టకూడదన్నారు. ముందే పేదలకు ఇండ్లనునిర్మించి ఆ తరువాత మూసీ ప్రక్షాళన చేయాలన్నారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలో 8వేల ఎకరాలను గుంజుకుంటున్నారని, కలెక్టర్‌ను నిలదీసిన ప్రజల ఇండ్లపై అర్థరాతి ఇండ్ల మీద పడి మహిళలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి మాటల్లోనే ప్రజాస్వామ్యం ఉందని, చేతల్లో నిర్బంధస్వామ్యం ప్రయోగిస్తున్నారని అన్నారు. లగచర్లలో తొండలు గుడ్లు పెట్టనవి సీఎం రేవంత్‌రెడ్డి అనడం సరైందికాదని, అక్కడ అన్ని పంటలు పండే భూములు ఉన్నాయని, పంటలు పండని భూములను ప్రభుత్వం తీసుకోవాలని 2013 చట్టం చెప్తుందన్నారు. సీపీఎం పోరాటంతోనే ఫార్మాసిటీ రద్దయిందని, భవిష్యత్తులో హామీల అమలు కోసం ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఇలాంటి పోరాటాలకు మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్,సయ్యద్ హాషం, కందాల ప్రమీల, పి.ప్రభావతి, పి.నాగార్జున, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం, రవినాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం అయ్యే వరకు ఆందోళనలు అగవు: పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

**పార్టీలకతీతంగా ఉద్యమిస్తాం ప్రజల ప్రాణాలు కాపాడుదాం**

**రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి చేవెళ్ల ప్రజల ప్రాణాలు కాపాడండి**



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 3 : బీజాపూర్ హైవే పై నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలను పట్టించుకోవాలని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని పెద్ద ఎత్తున ఆల్ పార్టీ నాయకులు రోడ్లపైకి వచ్చి ధర్నా నిర్వహిస్తున్నారు.ప్రజల ప్రాణాలు పోతున్న అటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నారు అని వారు మండిపడ్డారు. రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని చేవెళ్లలోని వివిధ గ్రామాల ప్రజలందరూ రోడ్లపై కొచ్చి ధర్నా నిర్వహించారు.రోడ్లపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.చేవెళ్ల తో పాటుగా ఆలూరు స్టేజీ వద్ద పెద్ద ఎత్తున ప్రజలు నిరసనలకు దిగటంతో వికారాబాద్ హైదరాబాద్ రహదారి స్తంభించింది.... దాంతో పోలీసులు సిద్ధులూర్ ఎనికేపల్లి గేటు మీదుగా వాహనాలు మళ్లించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనుబంధ పెండింగ్ బిల్లులు రూ.40వేలకోట్లు చెల్లించాలి

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి**

**కేజీ తరగతులు ప్రారంభించాలి**

**ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్**



మిర్యాలగూడ డిసెంబర్ 3:-( వార్త మిర్రర్ ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యా యులకు సంబంధించిన అనుబంధ బిల్లులు సుమారు 40,000 కోట్ల రూపాయల మేర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం బృందావన్ గార్డెన్స్ లో 21వ సిపిఎం జిల్లా మహాసభలో నర్సిరెడ్డి హాజరైన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, మెడికల్ రియింబర్స్మెంట్, సరెండర్ లీవ్స్, రిటైర్డ్ బెనిఫిట్స్ ఈ-కబేర్ కింద 4 వేల కోట్ల రూపాయల వరకు పెండింగ్ లో ఉన్నాయని వాటన్నింటినీ విడుదల చేయాలని ఆయన కోరారు. మోడల్ స్కూల్ టీచర్ జీతాలను 010 ద్వారా అందించాలన్నారు. కేజీబీవీ లో పనిచేస్తున్న వారికి మినిమం బేసిక్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో కాల నిర్ణయ పట్టిక అమలు చేయాలనన్నారు. విద్యా కమిషన్ జీవోలో పేర్కొన్న ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీ ఇంగ్లీష్ మీడియం తరగతులను ప్రారంభించాలనీ విద్యా కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ డిఇఓ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పిఈటి పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

# వెంకటేశ్వర కాలనీ జక్కిడి రామ్ రెడ్డి కాలనీల మధ్య హద్దులను సర్వే చేసిన రెవెన్యూ అధికారులు

**వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా చెప్పుకుంటున్న కృష్ణ, సిపిఎం నాయకులు నరసింహ లు కలిసి తమ కాలనీ వాసులను బెదిరిస్తున్నారు**

**జెక్కిడి రామ్ రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆరోపణ**



ఎల్బీనగర్, 3 డిసెంబర్ : బి.ఎన్.రెడ్డి నగ ర్ డివిజన్ పరిధిలోని కాలనీ, వెంకటేశ్వర ( వీక ర్ సెక్షన్) కాలనీ సరిహద్దులలో ఉన్న 40 గజా ల స్థలం తమదేనంటూ వెంకటేశ్వర కాలనీ చెం దిన కొంత మంది నాయకులుఎమ్మార్వో కు ఫిర్యా దు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై సరిహద్దులను పరి శీలించి ఈ సమస్య పరిష్కారం కోసం మంగళ వారం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. కొన్ని సాంకేతిక కారణాలతో రెండు రోజుల తర్వాత తిరిగి డిజిటల్ సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామని రెవెన్యూ అధికారులు వెళ్లి పోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జక్కిడి రామ్ రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్కిడి సంజీవరెడ్డి మాట్లాడుతూ 1985 సంవత్సరంలో సర్వే నెంబర్ 132లో లేఅవుట్ ను ఏర్పాటు చేసి జెక్కిడి రామ్ రెడ్డి నగర్ కాలనీ పేరుతో ఇండ్ల నిర్మాణాలు చేపడు తున్నామని చెప్పారు.అనంతరం తమ స్థలం సరి హద్దులలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వెంకటేశ్వర కాలనీ (వీకర్ సెక్షన్) పేరుతో పట్టాలు పొంది ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలలో ప్రస్తుతం లబ్ధిదారులు ఎవరు లేనప్పటికీ అట్టి పట్టాలను కొనుగోలు చేసిన వారు మాత్రమే ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారని గుర్తు చేశారు. తాము చేసిన లేఅవుట్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన వీకర్ సెక్షన్ కాలనీ సరిహద్దులలో ఉన్న యజమానులను వెంకటేశ్వర కాలనీ అధ్యక్షు లుగా చెప్పుకుంటున్న కృష్ణ, సిపిఎం నాయకులు నరసింహ లు కలిసి బెదిరిస్తూ పెద్ద ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సంజీవరెడ్డి చెప్పారు. తాము డబ్బులు పెట్టి రిజిస్ట్రేషన్ స్థలాన్ని కొనుక్కున్నామని వారు డబ్బులు ఇవ్వమని చెప్పడంతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని ఎమ్మార్వోకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ తమ కాలనీ వాసులను భయాందోళన గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఇట్టి స్థలంపై కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ కూడా తీసుకొచ్చామని, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సైతం ఇట్టి స్థలం ప్రైవేటు స్థలమని నిర్ధారించారని సంజీవరెడ్డి గుర్తు చేశారు. వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులుగా రాంబాబు 15 ఏళ్లుగా కొనసాగి నప్పటికీ తమ కాలనీ ఇంటి నిర్మాణదారులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని సంజీవరెడ్డి గుర్తు చేశారు. కొత్తగా వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులుగా తానేనని చెప్పుకుంటున్న కృష్ణ తోపాటుసిపిఎం నాయకుడు నరసింహ పై సిపిఎం పార్టీ పెద్దలను కలిసి తమ సమస్యను ఆధారాలతో వారి దృష్టికి తీసుకెళ్తానని సంజీవరెడ్డి వెల్లడించారు. రామ్ రెడ్డి కాలనీలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులను బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తే ఊరుకునేది లేదని సంజీవరెడ్డి చెప్పారు.



## తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారికి ఘన నివాళులు

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 3 మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్టపైన గల అమరవీరుల స్తూపం నందు తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిలూదిన అమరవీరుడు శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివ్వాలర్పిచిన్న మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు జమాల్పూర్ బాలరాజు,గోపి యాదవ్ యువ నాయకులుతదితరులు ఉన్నారు



## తొమ్మిది రోజుల పాటు జరిగే విజయోత్సవాలు విజయవంతం చేయాలని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత) డిసెంబర్ 3: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రజా విజయోత్సవ వేడుకలో భాగంగా డిసిసి అధ్యక్షుడు సిద్దిపేట, మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా విజయోత్సవాలకు గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జిగా నియమించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పథకాలని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత కార్యకర్తలపై ఉందని ఉన్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు జరిగే విజయోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంటేరు నరేందర్ రెడ్డి, జి భాస్కర్, సర్దార్ ఖాన్, కె రవీందర్ రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, లింగరావు, మల్లారెడ్డి, జి.రాజు, లక్ష్మారెడ్డి, నర్సింహారెడ్డి, రాములు గౌడ్, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అల్లిపూర్ లో విద్యుత్ అధికారుల పోలం బాట కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3 : జగిత్యాల జిల్లా రాయికల్ సెక్షన్ ఏఈ (ఓపి) శ్రీ నవీన్ తుమ్మల ఆధ్వర్యంలో అల్లిపూర్ గ్రామంలో పోలం బాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులతో సమావేశం నిర్వహించి, ఏఈ (ఓపి) రాయికల్ భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయ మోటార్లకు కేపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని, వార్షిక వ్యవసాయ విద్యుత్ బిల్లులను సమయానికి చెల్లించాలని సూచించారు. రాయికల్ సెక్షన్ గత నెలలో పూర్తి చేసిన పనులను వివరించారు. వ్యవసాయ క్షేత్రాలలో 25 కొత్త కనెక్షన్లు మంజూరు చేసి, 50 విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో 200 మధ్య స్థంబాలను వ్యవసాయ క్షేత్రాలలో ఏర్పాటు చేయాలని ప్రణాళిక సిద్ధం చేయబడింది. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని ఏఈ (ఓపి) రాయికల్ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ శాఖ వ్యవసాయ క్షేత్రాలకు చేరుకోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేసి, ఈ కార్యక్రమం రూపకల్పన చేసిన సీఎండీ, టీజీఎన్‌పీడీసీఎల్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



## షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి

**ఆడపిల్ల పెళ్లి చేసిన తల్లిదండ్రుల**

**అందరికీ కాంగ్రెస్ పార్టీ తులం బంగారం బాకీ**

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత) డిసెంబర్ 3 : మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మున్సిపాలిటీ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో మొత్తం 230 చెక్కులు షాది ముబారక్ 201, కల్యాణ లక్ష్మి 30 చెక్కులు పంపిణీ చేశారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన మాట ఏడ వేసిన గొంగడి ఆడనే ఉందని ఆడపిల్ల పెళ్లి చేసిన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ రామ్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి కి చెందిన వెంకటేశ్వర రావు కూతురు సుప్రియ ఇటీవల దుబాయ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అదే గ్రామానికి చెందిన యూత్ నాయకులు వడ్లూరి శేఖర్, అశోక్ నానమ్మ గంగమ్మ ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాముని నరేష్ తల్లి లక్ష్మి అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాయికల్ పట్టణ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మహేందర్ బాబు అత్తమ్మ అందె సుభద్ర అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వారి వెంట మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మండల అధ్యక్షులు రవీందర్ రావు, నాయకులు కోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేశ్వర రెడ్డి, రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ బొంగు రాజు,వీడీసీ ఛైర్మెన్ బొంగురాజు, గంగయ్య, నవీన్, రాజు, అరుణ్, భాషం, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాయికల్ మాజీ ఏఎంసీ ఛైర్మెన్ ఉదయశ్రీ భర్త



లింగంగౌడ్ ప్రమాద వశాత్తూ గాయపడగా వారిని జగిత్యాల లో ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

# భూ నిర్వాసితులకు భూమికి భూమి, అత్యధిక నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

## మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 03 :చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆర్ ఆర్ ఆర్ రోడ్డు భూ నిర్వాసితులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. తనంతరం బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంతమంది పారిశ్రామికవేత్తలకు తలోగ్గి ఔటర్ రింగ్ రోడ్డుకు 28 కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు ను ప్రతిపాదిస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల బాధలను ఏమాత్రం పట్టించుకోకుండా అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నదని, దీనివల్ల విలువైన భూములు కోల్పోయి రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడిందని, అన్ని ప్రాంతాలలో ఉన్న విధంగానే 40 కిలోమీటర్ల దూరంకి రీజినల్ రింగ్ రోడ్డును పరిధి పెంచాలని, లేనిచో భూ నిర్వాసితులకు భూమికి భూమి, అత్యధిక నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా భూనిర్వహసితుల కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని అన్నారు. చింతల దామోదర్ రెడ్డి, దోనూరు వీరారెడ్డి,దూడల బిక్షం గౌడ్,రమణ గోని శంకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి, కందగట్ల బిక్షపతి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఎశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఉడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, ఢిల్లీ మాధవరెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య,బాతరాజు వెంకటేశం, జాల వెంకటేశం,బుడ్డ సురేష్,బండ శేఖర్, కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వర్గీకరణ చేయకుండా మాదిగల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి తీరును మాదిగలంతా గమనిస్తున్నారు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కొన్ని గంటల సమయంలోనే మీడియాతో రేవంత్ రెడ్డి మాదిగల మీద ఎంతో ప్రేమ ఉన్నట్టు మాదిగల 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం సుప్రీంకోర్టు తీర్పు అని చెప్పి మాదిగలకు వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని చెప్పిన రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న వర్గీకరణ ఎందుకు చేయడం లేదని డిమాండ్ చేసిన పొట్ట మురళి మాదిగ అదేవిధంగా మాలలు తెలంగాణ రాష్ట్రంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఎన్ని మీటింగులు పెట్టి ఎన్ని పోరాటాలు చేసిన వర్గీకరణ ఆగే ప్రసక్తే లేదు కచ్చితంగా వర్గీకరణ జరిగి తీరుతుందని తెలియజేశారు రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ ఇది మాదిగలకు న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది రేవంత్ రెడ్డి వర్గీకరణ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే రాష్ట్రంలో ఉన్న మాదిగలంతా ఒకటై ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తది అని ఆయన తెలియజేశారు. చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ తరి గోవర్ధన్ దర్శనం శివ ఎర్ర విజయ్ చాట్ల ప్రశాంత్ పొట్ట రత్నయ్య జగదీష్ తదితరులు పాల్గొన్నారు..



# నా రాజకీయ రంగ ప్రవేశమే చేనేత కార్మికుల సమస్యలతో ప్రారంభమైంది

## స్వర్గీయ మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించిన ఘనత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





పది సంవత్సరాలు మీకు అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేసారు.ఒక్క సంవత్సరానికి ఎందుకు ఇంతా రాద్ధాంతం చేస్తున్నారు. పేదలకు మంచి చేస్తుంటే, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు.10 సంవత్సరాలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తాం చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.నా రాజకీయ రంగ ప్రవేశమే చేనేత కార్మికుల సమస్యలతో ప్రారంభమైంది. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నేతన్న లకు రుణమాఫీ చేయిస్తా.త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం. అని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి చౌటుప్పల్ పట్టణం కేంద్ర లోని పద్మావతి ఫంక్షన్ హాల్లో చేనేత, జౌలి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని, చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు...తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు,నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని,తెలంగాణ ఒక పార్టీదో, ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు. గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు..గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు వారితో నేపించి చేతులు దులుపుకొందని,పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వం అన్ని రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని,గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు..

# ఈ రోజు 60వ వార్డు ఇందిరా కాలనీలో ప్రజాదర్బార్ కార్యక్రమం

విశాఖపట్నం వార్త మిర్రర్ : పారిశ్రామిక ప్రాంతం లో గణబాబు ప్రభుత్వ విప్ , విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు ప్రజాదర్బార్ లో గణబాబు ప్రజల నుంచి . సామాజిక పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు, కొత్త రేషన్ కార్డులు మంజూరు. ఇంటి పనుల పేరు మార్పుల కొరకు అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అప్పటికప్పుడు అధికారుల సమక్షంలో గణబాబు పరిష్కారానికి చొరవ చూపారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో గణబాబు మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు తో ప్రజలు యొక్క సమస్యల పరిష్కారం కొరకు కూటమి ప్రభుత్వ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించు కొని స్థానిక ప్రజలు సమస్యలు పరిష్కరించికోవలని అన్నారు ఈ కార్యక్రమంలో జోన్-5 కమిషనర్ రాము ,60వ వార్డు టీడీపీ అధ్యక్షులు మాత శ్రీను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ డైరెక్టర్ రామ్మోహన్ నాయుడు,నాయకులు బుధ త్రినాధ్, వినయ్ మరియు పోలీసు అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు జీవీఎంసీ అధికారులు, రెవెన్యూ సివిల్ సప్లయర్స్, హౌసింగ్ అధికారులు సచివాలయం ఉద్యోగులు , అధిక సంఖ్యలో ప్రజలు మొదలగున్నవారు పాల్గున్నారు..



# ప్రభుత్వ నిర్లక్ష్యంతో నెలల తరబడి తమకు బిల్లులు రావడంలేదు: కాంట్రాక్టర్లు

## మార్చి నెల బిల్లు చెల్లించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం: కాంట్రాక్టర్లు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 3: ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తమకు నెలల తరబడి బిల్లులు రాక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.రామక ష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. సురెందర్ సింగ్, సికింద్రాబాద్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండి కోట ఆనంద్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో వివిధ రకాల కాంట్రాక్టు పనులు చేసి బిల్లులు రాక ఆర్థికంగా అనేక రకాల ఇబ్బందులు పడుతున్నామన్నారు. హాస్పిటల్ అవసరాల కోసం కొందరు, పిల్లల స్కూల్ ఫీజుల కొరకు కొందరు, పిల్లల పెళ్లిళ్ల కోసం ఇలా ఎంతో మంది అనేక ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు రాక కాంట్రాక్టర్లు వివిధ రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మార్చి నెల బిల్లులు చెల్లించేలా చూడాలని లేని యెడల జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.



# విద్యార్థి నాయకులు ఆధ్వర్యంలో ఓయూలో శ్రీకాంతచారి వర్ధంతి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 3.... ఓయూ:విద్యార్థి నాయకులు ఆధ్వర్యంలో ఓయూలో శ్రీకాంతచారి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ అమరుల త్యాగాల పునాదుల మీద వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 ఏళ్లలో త్యాగాలను విస్మరించి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలన సాగించడం జరిగిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రజాపాలనలో అయిన అమర వీరులకు వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదయ్య, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ,ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, నగేష్ చారి, యం ఎస్ ఎఫ్ సీనియర్ నాయకుడు అజయ్ సామ్రాట్, వంశీ, కూరపాటి ఆంజనేయులు, సతీష్ స్వేరో తదితర నాయకులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఓయూలో శ్రీకాంతాచారి వర్ధంతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3....తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు. శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్. వేల్పుకొండ వెంకటేష్, తోనుపునూరి శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శులు కాటం శివ, జి.రవి తదతరులు పాల్గొన్నారు.



# శ్రీకాంతచారికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఘన నివాళులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 03 : తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉదృతం చేసిందని తెలంగాణ సమాజాన్ని మొత్తం ముందుకు తీసుకెళ్లినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ అన్నారు.శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆయన ఫొటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,శ్రీకాంతచారి తన ప్రాణాలను తెలంగాణ ఉద్యమం కోసం అర్పించారని . ఆయన బలిదానం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ మరవలేనిదిగా నిలుస్తుందని ఆయన ఆత్మధైర్యం, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది అన్నారు.అలాగే మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్ మాట్లాడుతూ శ్రీకాంతచారి జై తెలంగాణ జై తెలంగాణ అంటూ అగ్నికి అహుతి అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి గోశిక జగన్, సిలివేరు శ్రీశైలం కోశాధికారి, బొమ్మిడి సత్తి రెడ్డి,సిలివేరు కృష్ణ ,ఎం డి ఏజాజ్, కోయిగూర బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా మంగళవారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజకీయాలతోనే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.నియోజకవర్గంలో విలువలతో కూడిన పనులు చేస్తూ అభివృద్ధిలో పరుగు పెట్టించడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నూతన పెన్షన్ లబ్ధిదారుల ఎంపికతో పాటు అర్హులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.అర్హులైన రైతులకు మాత్రమే రైతు భరోసా అందించాలనే ఉద్యేశంతో రాష్ట్ర ప్రభుత్వం సబ్ కమిటీని ఏర్పాటు చేసింది అని,త్వరలోనే అర్హులైన అందరికీ రైతు భరోసా అందుతుంది అని అన్నారు. ఎవ్వరు బాధపడనక్కర్లేదు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం ఇది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏం చేసినా అది ప్రజల మేలు కోసమే, అభివృద్ధిని అడ్డుకునే వారి మాటలను నమ్మవద్దు అని అన్నారు.గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం.ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా అమలవుతున్నాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి గడపకు చేరుస్తానని మాట ఇస్తున్నాను అని అన్నారు. 50కోట్లతో మంచినీటి పంపు లైన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీటికి అందుబాటులో తెస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మధుసుధన్ ,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, తస్కిన సుల్తాన్,రైసుద్దీన్, జయప్రకాశ్,గాజుల మురళీ, థౌఫిక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కమీషనర్ సుదర్శన్, యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు

### పల్లా వెంకట్ రెడ్డి
### సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే



దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో మంగళవారం నాడు జరిగిన దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల కార్యవర్గ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూలి.......భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి ఈ సంవత్సరం 2025 డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలోకొ అదుగు పెడుతుంది. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందింది. స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ. దేశ స్వాతంత్ర్యం కొరకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత, పీడిత జనావళి కొరకు వేలాదిమంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు, కార్మికుల కొరకు కార్మిక చట్టాలు, ప్రైవేటు రంగంలో ఉన్న బొగ్గు గనులు, బ్యాంకులు, బీమారంగం, ఆర్టీసీ లాంటి సంస్థలను జాతీయీకరణ కొరకు ఉద్యమాలు చేపట్టి సాధించటంలోనూ, స్టీలు, సిమెంటు, దేశరక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వరంగ పరిశ్రమలు ఏర్పాటు చేయటంలో సిపిఐ నిర్వహించిన పాత్ర మరువరానిది, భారతదేశ పార్లమెంటరీ చరిత్రలో ఆనాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ దేశ, ఆర్థిక పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఆనాటి కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ సభ్యులు భూపేష్ గుప్తా, హిరెన్ ముఖర్జీ, ఇంద్రజిత్ గుప్తా లాంటి కమ్యూనిస్టు మేధావులు విలువైన సూచనలు దేశాభివృద్ధికి అందించిన ఘన చరిత్ర సిపిఐది. మొదటిసారిగా 1952లో జరిగిన ప్రథమ పార్లమెంటు ఎన్నికల్లో నెహ్రూ గారి కంటి ఎక్కువ మెజార్టీ పొందిన గొప్ప వ్యక్తి రావినారాయణరెడ్డితో పాటు 1957, 1962లోను తెలంగాణ ప్రాంతం నుండి గెలిచిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్లమెంటులోనూ అసెంబ్లీలోనూ తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం గళమెత్తిన సంగతి తెలుసు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు నిధులు నియామకంలో జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు పార్లమెంటులోనూ అసెంబ్లీలోను గళమెత్తిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సమస్యలపైన భూ సంస్కరణలు, ఇళ్ల స్థలాలు, పారిశ్రామికీకరణ, వ్యవసాయ అభివృద్ధి తదితర అంశాలపై ఉద్యమాలు చేపట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్టమొదటిగా అంగీకారం తెలియజేసి తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ, నాగార్జునసాగర్, శ్రీరామ్సాగర్ లాంటి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టుల కొరకు పోరాడింది. వెనుకబడిన ప్రాంతాలకు సాగు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని పరిశ్రమలను నెలకొల్పాలని ఉద్యమాలు చేపట్టింది సిపిఐ. వెనుకబడిన ప్రాంతాలకు కృష్ణా–గోదావరి జలాలను మళ్లించాలని ఉద్యమాలు చేపట్టి సాధించుకున్నప్పటికీ నేటికీ ప్రాజెక్టులు పూర్తికాక నత్త నడకలో నడుస్తున్నాయి అని స్వతంత్ర భారతదేశంలో అనేక పార్టీలు ఉద్భవిస్తూ తెరమరుగు కావడం మనం చూస్తున్నాం. కానీ ధనస్వామ్యం, కార్పొరేట్ సామ్యం, రాజ్యమేలుతున్న ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తన బలానికి తగ్గ విధంగా శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం పొందలేకపోయినప్పటికీ ఈనాటికి లక్షల మంది పార్టీ సభ్యులు, కోట్ల మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి, యువజనులు, మహిళలు, ఉపాధ్యాయులు, దళితులు, గిరిజనులు చిన్న సన్నకారు వ్యాపారస్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని,భారతదేశంలోని వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉన్నది. భారతదేశంలో నేదు విశృంఖలంగా తలెత్తుతున్న మత, జాతి, కుల వైరుధ్యాల, కార్పొరేట్ సంస్థలు అంతులేని దోపిడీ నేపథ్యంలో సమగ్రత, సమైక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వంతో కూడిన లౌకిక ప్రజాస్వామ్య భారత్ కొరకు నిలకడగా ఉద్యమిస్తూ ఉజ్వల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ 100 వసంతాల ఉత్సవాల ప్రారంభం సందర్భంగా నల్లగొండలో పట్టణంలో మ? 2 గంటలకు ప్రదర్శన, సా?3 గంటలకు ఎన్.జి.కాలేజి గ్రౌండ్లో బహిరంగ సభ ఉంటుందని దేవరకొండ నియోజకవర్గం నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఈ సభకు తరలిరావాలని అయన అన్నారు.ఈ సమావేశం సిపిఐ జిల్లా బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది.ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు ఎండీ మైనొద్దీన్,తుం బుచ్చిరెడ్డి, ఎస్ కనకచారి, దేప సుదర్శన్ రెడ్డి, పోలె వెంకటయ్య,కుంభం జయరాములు, గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,నూనె రామస్వామి,వలమల్ల ఆంజనేయులు,బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి జూలూరి వెంకట్రాములు, పల్లా రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన విజయోత్సవాలు








వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 03 : డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన విజయోత్సవాలలో 3 వ తేదీ అర్బన్ డే సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ నుండి బస్ స్టాండ్, తంగడపల్లి రోడ్డు మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, మెప్మా సిబ్బంది,రాజకీయ ప్రముఖులు,స్వచంద సంస్థల వారితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కార్యాలయములో పారిశుద్య, నీటి సరఫరా సిబ్బందిలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ప్రశంసా పత్రాలను అందించి సన్మానించడం జరిగినది.పారిశుద్య, వీధి దీపాల నిర్వహణ, నీటి సరఫరా సిబ్బందికి పి పి ఈ కిట్లు,రేడియం జాకెట్స్, క్లౌజెస్, శీతాకాలం దృష్ట్యా మంకీక్యాప్స్, ఇతర సామాగ్రిని అందజేయడం జరిగినది.అన్నీ కాలనీలలో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ను గుర్తించి అక్కడ చెత్త పడవేయకుండా క్లీన్ చేసి రంగోళ్ లు వేయడం జరిగినది.10వ వార్డులో చైర్ పర్సన్ చేతుల మీదుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ (ఇందిరా మహిళా శక్తి యూనిట్) ను ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ కోమటిరెడ్డి నర్సింహ్మా రెడ్డి, కౌన్సిలర్ బొడిగె అరుణ ఎండి బాబా షరీఫ్, బాలకృష్ణ,మేనేజర్ శ్రీధర్ రెడ్డి, టి ఎం సి కవిత తదితరులు పాల్గొన్నారు..



## వికలాంగుల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది: మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ డిసెంబర్ 3:- (వార్త మిర్రర్ ప్రతినిధి) వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులు అనేక రంగాల్లో రాణిస్తున్నారని ప్రభుత్వం కూడా చే యుతన్నిస్తున్నదని ఆయన అన్నారు. వికలాంగులను చిన్నచూపు చూడవద్దని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ అన్నారు. సమావేశంలో మున్సిపల్ డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసి పి.బక్కయ్య, జూనియర్ అకౌంటెంట్ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, వికలాంగుల సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సైదులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయ ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు

మిర్యాలగూడ డిసెంబర్ 3:- (వార్తమిర్రర్) : రాష్ట్రంలో ప్రజాపాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలకు ఉచిత కంటీ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వ ర్యంలో రిసోర్స్ పర్సన్, సమభావన సంఘాల మహిళలు రంగోలి ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, మున్సిపల్ డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసి పి.బక్కయ్య, జూనియర్ అకౌంటెంట్ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ జాఫర్, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, ఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జె చంద్రకళ పాల్గొన్నారు.

## అహంకారం మనిషి పతనానికి కారణం

### మా కురు ధన జన యౌవన గర్వం



రాయికల్ ప్రతినిధి తిరుమల శంకర్ : మనిషికి అహంకారం అనేది అనేక కారణాల నుంచి వస్తుంది. కొంత మందికి తాను గొప్ప శ్రీమంతుడను అని, కొంతమందికి తాను పండితుడను అని, కొంతమందికి తాను మహాబలశాలి అని, అహంకారం, కొంతమందికి అన్నీ నాకే తెలుసు అని,లి ఇంకొంత మందికి పది మంది నన్ను పొగుడుతున్నారు, నన్ను మించిన వాడు ఈ ఊరిలో లేడని... ఈ అహంకారం వచ్చిన వాడు రావణాసురుని వలె తప్పుడు పనులు చేస్తాడు. రావణుడు సీతాపహరణమనే మహాపరాధం చేశాడు. అప్పుడు ఎంతోమంది రావణాసురుడికి బుద్ధి చెప్పారు. మాతామహులు మాల్యవంతుడు కూడా బుద్ధి చెప్పడానికి ప్రయత్నించాడు, పెడచెవిని పెట్టాడు. చివరికి సర్వనాశనం అయ్యాడు, ఆరంభంలోనే వివేకం తెచ్చుకొని అథవా పెద్ద వాళ్ళు చెప్పిన మాటలు విని ఆపని చేయకుండా ఉన్నట్లయితే పరిస్థితి వేరుగా ఉండేది. వీటన్నిటికీ మూల కారణం అహంకారం. అహంకారం మనిషి పతనానికి కారణం. దానిని దూరం చేసుకోవాలి, భగవంతునికి ఇష్టమైన వాడు ఎవరు అంటే అహంకారం ఇసుమంతైనా లేనివాడు. తృణాదపి సునీచేనా తరోరపి సహిష్ణునా అమానినా మానదేన కీర్తనేయః సదా హరిః!! ఎవరైతే లవణేశం కూడా అహంకారం లేకుండా ఉంటాడో, ఎవరైతే సదా ఓర్పుతోఉంటాడో, వాడు భగవంతునికి ఇష్టమైన వాడు. అందుకే భగవత్పాదులు మనకు చెప్పిన మొట్టమొదటి మాట "మా కురు ధన జన యౌవన గర్వం హరతి నిమేషాత్కాలః సర్వం" నువ్వు వేటిని చూసి అయితే అహంకార పడుతున్నావో అవి శాశ్వతం కాదు. శాశ్వతమైనది ఒక్కటే భగవదనుగ్రహం, భగవదనుగ్రహం ఎవరికైతే ఉంటుందో వాడి జీవనం ఉత్తమంగా, పవిత్రంగా ఉంటుంది. కేవలం మనయొక్క ఐశ్వర్యం, పాండిత్యం, బలాన్ని నమ్ముకొని విచ్చలవిడిగా ప్రవర్తిస్తే మన పతనానికి కారణం అవుతుంది...(తిరుమల శంకర్)



## ది ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం ఆర్డీవోకు వినతిపత్రం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 03 : చౌటుప్పల్ మండలంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సౌకర్యార్థం పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం కోసం 5 గుంటలు స్థలం ఇప్పించాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని, టోల్ ప్లాజా వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆర్డీవో కు వినపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి,ఎర్రసాని సతీష్ యాదవ్, ప్రెస్ క్లబ్ నాయకులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దోనూరు జగన్ రెడ్డి, ఊదరి శ్యామ్, ఊదరి శంకర్, లింగానాయక్, బొమ్మ మల్లేష్, పల్లపు కృష్ణ, ఊదరి స్వామినాథం, ఆరుట్ల లింగస్వామి, కొండమడుగు శ్రావణ్ కుమార్, అంజద్ అలీ, సుర్వి కిరణ్, తోనేశ్వర్, భగవత్, అరిగే శ్రీను, వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొన్నారు.





## పీ. ఏ.పల్లి ఆదర్శ పాఠశాల

# విద్యార్థినిలకు అస్వస్థత

### 3 రోజులుగా ఆహారం తీసుకోని విద్యార్థినులు

- విద్యార్థినిలు పరామర్శించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి
- సోమవారం సాయంత్రం ఆహారం తిని వాంతులు
- విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడిన సంబంధిత స్పెషల్ ఆఫీసర్
- ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురు విద్యార్థినులు
- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆందోళన




దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : పీ.ఏ.పల్లి మండలం కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల కళాశాలలో విద్యార్థినిలు మూడు నాలుగు రోజులుగా సరిగ్గా ఆహారం తీసుకోలేక అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం నాడు చోటుచేసుకుంది. పీఏ పల్లి మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి చెందిన పెద్దవూర మండలం వెల్మాగూడెం గ్రామానికి చెందిన పూజిత, నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన మల్లీశ్వరి పీఏపల్లి మండలం పెద్ద గుమ్మడం తండాకు చెందిన మౌనిక పీఏపల్లి మండలం మల్లాపురం గ్రామానికి చెందిన హారిని లతో పాటు మరొక విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు ఆదర్శ పాఠశాలలో ని హాస్టల్లో విద్యార్థుల కోసం రాత్రి భోజనంలో చేసిన సాంబారు తిన్న తర్వాత చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని విద్యార్థిని తెలుపగా హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ ప్రవళిక ఈ విషయం బయటకు పోకుండా కప్పిపుచ్చారని విద్యార్థులు తెలిపారు. గత మూడు నాలుగు రోజులుగా హాస్టల్లో ఉదయం అల్పాహారం తీసుకుంటున్నామని, ఆహారాన్ని మూడు నాలుగు రోజులుగా తీసుకోవడం లేదు అని విద్యార్థులు తెలిపారు. ఆహారాన్ని తీసుకోవాలంటే ఆహారం సరిగ్గా లేకపోవడం ముఖ్యంగా వండిన అన్నం కింద అడుగంటి పోవడం పైన మెత్తగా ఉండడంతో ఆ అన్నన్ని తినడం వల్ల తీవ్ర నీరసత్వం పాటు జ్వరం కూడా వచ్చేదని విద్యార్థులను తెలిపారు. గత మూడు నాలుగు రోజులుగా విద్యార్థులు సరిగ్గా ఆహారం తీసుకోకపోవడంతో పాటు మంగళవారం నాడు తీవ్ర అస్వస్థతకు కూడా గురవడంతో వారిని హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి వారితోపాటు ఆస్పటల్ కు ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు భాస్కర్ వచ్చారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తూ ఉన్నారు. వైద్యులు తెలిపిన ప్రకారం విద్యార్థులు మూడు నాలుగు రోజులుగా సరిగ్గా ఆహారం తీసుకుపోవడం వలన తీవ్ర అస్వస్థతకు గురి కావడం కాకుండా జ్వరం కూడా వచ్చిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిలో మెరుగ్గానే ఉన్నాయని వైద్యులు తెలియజేశారు.

**విద్యార్థులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి**

పీ.ఏ.పల్లి మండల కేంద్రంలో ఆదర్శ ఉన్నత పాఠశాల కళాశాలలో మూడు 4 రోజులుగా ఆహారం తీసుకోకు ండా అస్వస్థతకు గురైన విద్యార్థుల విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ త్రిపాఠి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థినిల ను పరామర్శించి వైద్యులతో చర్చించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం విలేక రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ విద్యార్థులు మూడు రోజులుగా సరైన ఆహారం తీసుకు పోవడం వల్ల అనారోగ్యం ఉన్నారని వారి ఆరోగ్య పరిస్థి తులు మెరుగ్గానే ఉన్నాయని వైద్యులు సూచించారని కలెక్టర్ తెలియజేశారు. విద్యార్థులలో విషయంలో సంబంధిత ఉద్యో గులు నిర్లక్ష్యం వహిస్తే వారికి ప్రభుత్వపరమైన చర్యలు తప్ప వని విద్యార్థుల విషయంలో ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలి యజేశారు. విద్యార్థి సంఘాల నాయకులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ త్రిపాఠి తో ఇలాంటి సంఘ టనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని ఇలాంటి సంఘ టనలను మళ్లీ పునరావృతం కాకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. విద్యార్థుల జీవితాలతో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ ఎస్వో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని విద్యార్థి సంఘాలు తెలియజేశారు. వారితోపాటు దేవరకొండ ఆర్డీవో తాసిల్దార్ దేవరకొండ డిఎస్పి విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.



### మల్కాపురం పోలీసు స్టేషన్ వద్ద డ్రైనేజ్ వ్యవస్థను ప్రారంభించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్

విశాఖపట్నం వార్త మిర్రర్ పోలీస్ సిపి మల్కాపురం క్రిత పర్యటనలో స్టేషన్ ముందు డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా పాడయ్యి , అపరిశుభ్రంగా ఉండడం గమనించి, కొత్త డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ రోజు స్టేషన్ కు నూతనముగా ఏర్పాటు చేసిన డ్రైనేజ్ వ్యవస్థను సిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపి తో పాటుగా డి.సి.పి-02 మేరీ ప్రశాంతి,ఐ.పి.ఎస్., ఏ.డి.సి.పి(ఏ.ఆర్), హార్బర్ ఏ.సి.పి , మల్కాపురం స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



### పెద్దపల్లి సభలో ముఖ్యమంత్రి కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై స్పష్టమైన ప్రకటన చేయాలి: గందం రవి

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు ఏరియా కార్యదర్శి**

మందమర్రి డిసెంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ సభ డిసెంబర్ 4న పెద్దపల్లిలో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) ఏరియా కార్యదర్శి గంధం రవి డిమాండ్ చేశారు. మంగళవారం సివిక్ కాంట్రాక్టు కార్మికుల సమావేధంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల రోజుల్లో కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతామని ఎమ్మెల్యే నుంచి స్వయాన ముఖ్యమంత్రి వరకు హామీలు ఇచ్చారని డిసెంబర్ 9 నాటికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నప్పటికి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలపై ఎలాంటి స్పష్టత రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన మండి పడ్డారు. ప్రజాపాలన విజయోత్సవ సభల పేరుతో హడావిడి తప్ప కార్మికులకు జరిగిన మేలేమి లేదని విమర్శించారు.. ఇప్పటికైనా పెద్దపల్లికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి లు కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, కుమార్, అరుణ్, నరేష్, రవిందర్, లక్ష్మి, అనిత, శారద, విజయ లు పాల్గొన్నారు.



### ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎంపికైన బాబు జిల్లా కలెక్టర్ చే ఘన సన్మానం

మందమర్రి డిసెంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో విధ నిర్వహిస్తున్న ఆదిల్ పేట గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బాబు ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎంపిక అయ్యారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహి ంచిన కార్యక్రమంలో దివ్యాంగునైన బాబును ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్గా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. కాగా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎంపికైన బాబును ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య, మండలం లోని ఫీల్డ్ అసిస్టెంట్లు లింగాల రాజేందర్, పుస్తె రవి, సత్యనారాయణ భూమా, రాజన్న, శంకరయ్య లు అభినందించారు.

# కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రి తో విశాఖ ఎంపీ శ్రీభరత్ సమావేశం

### ఆంధ్ర ప్రదేశ్ లో ఈ - కామర్స్ రంగంపై ప్రత్యేక దృష్టి తీసుకోవాలి అని వినతి

విశాఖపట్నం వార్త మిర్రర్ ఎంపీ శ్రీభరత్ న్యూఢిల్లీలో కేంద్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్‌ను కలుసుకొని, ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక వృద్ధి, అభివృద్ధి కోసం చేపట్టాల్సిన ముఖ్యమైన కార్యక్రమాలు, సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఎన్డీయే ఎంపీల తరఫున పరిశ్రమలు మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న విశాఖ ఎంపీ శ్రీభరత్, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి దిశగా కీలకమైన అనేక ప్రాజెక్టుల ప్రాధాన్యతను ఆయనకు వివరించారు. ఈ సమావేశంలో కాకినాడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్టీ) యొక్క పురోగతి పై చర్చ జరిగింది. ఈ ప్రాంతంలో వాణిజ్య విద్యను మరింత విస్తరించడానికి ఐఐఎఫ్టీ అభివృద్ధిని వేగవంతం చేయడం ఎంత ముఖ్యమో మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. అమరావతిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడి) అభివృద్ధికి సంబంధించి కూడా శ్రీభరత్ ప్రత్యేకంగా చర్చించారు. డిజైన్ ఇన్నోవేషన్ పారిశ్రామిక వృద్ధికి కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చల్లో రాష్ట్రంలో ఫుట్ వేర్ యొక్క అభివృద్ధి అంశం గురించి కూడా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను ఫుట్ వేర్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని శ్రీభరత్ ప్రతిపాదించారు. ఈ-కామర్స్ రంగం గురించిన చర్చ కూడా సమావేశంలో కీలక అంశంగా మారింది. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం, స్థానిక పరిశ్రమలను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని మరింత మెరుగుపరచడం కోసం ఈ-కామర్స్ రంగాన్ని బలపరచాల్సిన అవసరాన్ని ఎంపీ తెలియజేశారు. డిజిటల్ పద్ధతుల ద్వారా మరింత వేగవంతమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం కోసం



కేంద్ర మంత్రిత్వ శాఖ సహకారం కోరారు. సమావేశానంతరం శ్రీభరత్ మాట్లాడుతూ, "శ్రీ పీయూష్ గోయల్ గారితో చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయి. పారిశ్రామిక రంగంలో రాష్ట్రానికి అవసరమైన ప్రోత్సాహం అందించడంలో కేంద్రం సహకారం ఎంతో కీలకం. ఈ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ అవకాశాలను పెంచి, సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయనే నమ్మకం ఉంది" అని అన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను ప్రజలకు వివరించాలి: కెఎల్ఆర్

### తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్ధేశం

### జల్‌పల్లికి చెందిన కళ్యాణ్ రావుకు సీఎం ఆర్ ఎఫ్ (ఎల్ఓసి) అందజేత

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 3 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నందున... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేసినా చేస్తున్న సంక్షేమ పథకాలను పల్లెపల్లెనా ప్రజలకు వివరించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కోరారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జల్ పల్లికి చెందిన కళ్యాణ్ రావుకు రూ. 2.50 లక్షల సీఎం ఆర్ ఎఫ్ ( ఎల్ ఓ సి ) ని అందజేశారు అనంతరం కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు సామాజిక కార్యక్రమాలు ఏడాదిలో అమలు చేసిన రూ. 2 లక్షల రుణమాఫీ, ఆడపడుచులకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, 50వేల కొలువులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలిండర్, రూ. 500 వరి బోనస్ సహా త్వరలో ఇవ్వనున్న రేషన్ కార్డులు, రైతుబంధును ప్రజలకు వివరించాలని కోరారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయని పథకాలను సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపారని కొనియాడారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన



నిధులను తీసుకురావటంలో విఫలమైన బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రుల విమర్శలను తిప్పి కొట్టాలని కిచ్చెన్నగారు పిలుపునిచ్చారు. సమగ్ర కుల గణన సర్వే ద్వారా ప్రతీ పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### అల్లందేవిచెరువు శ్రీమంతుడు

**రైతుల చలుకలకు వెళ్లే దారికి మట్టి రోడ్డు వేయించిన బిజెపి నేత సుర్వి రాజు గౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : అల్లందేవిచెర్వు గ్రామంలో రైతులు చెలుకలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో రైతుల కోరిక మేరకు మట్టి పోయించి డోజరింగ్ చేయించిన. బిజెపి నారాయణపురం మండల అధ్యక్షులు,సుర్వి రాజుగౌడ్ ఈ పనులను దగ్గరుండి చేయించిన వి హెచ్ పి మండల ఉపాధ్యక్షులు సుర్వి రవిగౌడ్, బిజెపి సీనియర్ నాయకులు సుర్వి క్రిష్ణ గౌడ్, ఓ బి సి మోర్చా మండల ఉపాధ్యక్షులు సుర్వి లింగస్వామి గౌడ్,కిసాన్ మోర్చా మండల కార్యవర్గ సభ్యులు సుర్వి వెంకటేష్ గౌడ్ మరియు గ్రామ రైతులు




## అలియా హారర్ థ్రిల్లర్

బాలీవుడ్ అగ్ర నటి అలియాభట్ ప్రతిభా పాటవాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోయి రక్తి కట్టిస్తుంది. 'గంగూభాయి కతియావాడి' చిత్రంతో ఉత్తమ నటిగా జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఈ భామ కథాంశాల ఎంపికలో వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తుంటుంది. ప్రస్తుతం వరుస భారీ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ తాజాగా ఓ హారర్ కామెడీ థ్రిల్లర్‌లో నటించనుంది. ఈ జోనర్‌లో ఆమెకిది తొలి చిత్రమని చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే.. హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా స్త్రీ, స్త్రీ-2, ముంజ్యా, భేడియా వంటి సినిమాలను తెరకెక్కించాడు నిర్మాత దినేష్ విజన్. ఇదే యూనివర్స్‌లో ఆయన 'ఛముండా' అనే పేరుతో సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో కథానాయికగా అలియాభట్ నటించనుందని తెలిసింది. ఇప్పటికే ఆమెతో ప్రాథమిక చర్చలు పూర్తయ్యానని, సినిమాకు దాదాపుగా అంగీకరించిందని బాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అలియాభట్ 'లవ్ అండ్ వార్' చిత్రంలో భర్త రణబీర్‌కపూర్‌తో కలిసి నటిస్తున్నది. విక్కీకౌశల్ మరో కథానాయకుడు. సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నది.



## పుష్పరాజ్ మీ మనసుల్ని తాకుతాడు

"పుష్పరాజ్ ఇంట్రడక్షన్ సీన్ చూశా.. దాన్ని బట్టి సినిమా ఎలా ఉంటుందో అర్థమైపోయింది.. అద్భుతం. దేశం మొత్తం ఎదురు చూస్తున్న ఈ సినిమాకు ప్రమోషన్స్ అవసరంలేదు. టీమ్ మొత్తానికి ఆల్ ది బెస్ట్." అని ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. అల్లు అర్జున్ హీరోగా రూపొందిన చిత్రం 'పుష్ప 2'. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక పానిండియా చిత్రం ఈ నెల 5న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అతిథిగా విచ్చేసిన రాజమౌళి పై విధంగా స్పందించారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ–" 'ఆర్య'తో నా కెరీర్ మొదలైంది. బన్నీ ఎదుగుదలను చూస్తూ ఇక్కడదాకా వచ్చాను. పుష్ప ఫ్రాంచైజీ ఇలా తయారైంది అంటే ఇది కేవలం బన్నీ మీద నాకున్న ప్రేమవల్లే. ఒక చిన్న ఎక్స్‌ప్రెషన్ కోసం కూడా ఫైట్ చేసే తపన ఉన్న నటుడు బన్నీ. తన క్యారెక్టర్ చాలా గొప్పది. అతనితో పనిచేస్తుంటే తెలీని ఎనర్జీ. తను కష్టపడుతూ, అందరిలో స్ఫూర్తి నింపే గొప్ప వ్యక్తి. ఈ సినిమాకు పనిచేసిన అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. అది రేపు మీరు తెరపై చూస్తారు' అని చెప్పారు. చివరిగా అల్లు అర్జున్ మాట్లాడుతూ ' 'పుష్ప–2' లాంటి సినిమా చేయడం మైత్రీవారికి మాత్రమే సాధ్యం. సాంకేతికంగా అందరూ ప్రాణం పెట్టి ఈ సినిమాకు పనిచేశారు. అందరం అయిదేళ్ల జీవితాన్ని పణంగా పెట్టి చేసిన సినిమా ఇది. ఇక ఇందులో నటీనటుల విషయానికొస్తే.. ఫహాద్ ఫాజిల్‌గారి నటన అద్భుతం. అయిదేళ్లుగా నేను పని చేసుస్తున్న వన్ అండ్ ఓన్లీ హీరోయిన్ రష్మిక. అంత కష్టపడి పనిచేసే హీరోయిన్‌ని నేను చూడ్లేదు. ఇది పూర్తి సుకుమార్ సినిమా.

బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వడానికి ఆయన చేసిన కృషి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఆయన పడిన కష్టం కోసమైనా ఈ సినిమా ఆడాలి. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ చూసి అందరం గర్వించాం. ఈ సినిమా కూడా అందరం గర్వించేలా ఉంటుంది. పుష్పరాజ్ తప్పకుండా మీ మనసుల్ని తాకుతాడు' అని అల్లు అర్జున్ నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా అల్లు అరవింద్, కథానాయికలు రష్మిక మందన్నా, శ్రీలీల, మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్, నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, డీవోపి మిర్సలో క్యూబా బ్రోజెక్, కళాదర్శకులు రామకృష్ణలతోపాటు మలినేని గోపీచంద్, శివ నిర్వాణ, బుచ్చిబాబు సానా, వివేక్ ఆత్రేయ, అనసూయ భరద్వాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఎటువైపో నీ దారి

ప్రియదర్శి కథానాయకుడిగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాత. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో వేగం పెంచారు. 'సంచారి.. సంచారి' అంటూ సాగే రెండో గీతాన్ని సోమవారం విడుదల చేశారు. వివేక్‌సాగర్ స్వరపరచిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించగా, సంజిత్ హెగ్డే ఆలపించారు. 'సంచారి సంచారి ఎటువైపో నీ దారి, చిరునామా లేని లేఖలా..' అంటూ కథానాయకుడి మనోవేదనను ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. దర్శకుడు మాట్లాడుతూ 'హీరో తాను ప్రాణంగా ప్రేమించే అమ్మాయికి దూరమయ్యే సందర్భంలో ఈ పాట వస్తుంది. కొంత విరహవేదన, అమ్మాయి దక్కదేమోననే బాధ కలబోసిన గీతమిది. కథాగమనంలో ఈ పాటకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది అన్నారు. రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, రచన–దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి.

## రాజాసాబ్ సందడి షురూ

సూపర్‌స్టార్‌డమ్ ఉన్న హీరోలు హారర్ కామెడీ జానర్‌లో సినిమా చేయడం అరుదు. 'రాజా సాబ్' సినిమాతో ప్రభాస్ ఆ ఫీట్ చేస్తున్నారు. ఇది ప్రభాస్ చేస్తున్న ప్రయోగమే అని చెప్పాలి. నిజానికి ఆయన చేస్తున్నారు కాబట్టే, శంఖంలో పోస్తేనే తీర్థం అన్నట్టుగా 'రాజా సాబ్' పాన్‌ఇండియా సినిమా అయ్యింది. దర్శకుడు మారుతి కెరీర్‌కి ఈ సినిమా కీలకం. అందుకే ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారాయన. రీసెంట్‌గా విడుదల చేసిన సింహాసనంపై కూర్చుకున్న ప్రభాస్ స్టిల్ అభిమానలోకంలో చర్చనీయాంశమైంది. ఈ సినిమా నుంచే ట్కస్టైలిష్‌గా ఉన్న మరో లుక్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. దాంతో ఇందులో ప్రభాస్ డ్యూయెల్ రూల్ చేస్తున్నారా? అనే చర్చ నడుస్తున్నది. ఇక 'రాజా సాబ్' ప్రోగ్రెస్ విషయానికొస్తే.. షూటింగ్ ఈ నెలాఖరుకు పూర్తవ్వబోతున్నదట. క్రిస్మస్ కానుకగా టీజర్‌ని విడుదల చేసే ప్లాన్‌లో మారుతి ఉన్నారని తెలుస్తున్నది. అలాగే సంక్రాంతి కానుకగా ఓ మాస్ బీట్‌ని కూడా ప్రేక్షకుల ముందుకు తెచ్చే యోచనలో మేకర్స్ ఉన్నారట. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసి ందే. మొత్తానికి 'రాజా సాబ్' ఈ ఏడాది చివరి నుంచి సందడి షురూ చేయనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 10న విడుదల కానుంది.



## అందుకే ఆ సినిమాలు వదిలేశా!



స్టార్ అనిపించుకోవడం కంటే.. గొప్ప నటుడు అనిపించుకోవడంలోనే ఆనందం ఉంది అంటున్నారు మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాజిల్. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలను ఆయన వెల్లడించారు. 'కెరీర్ ప్రారంభంలో హీరోగా వచ్చిన కొన్ని అవకాశాలను నేనే వదులుకున్నాను. కారణం నా బట్టతల. నాకేమో నాచురల్‌గా కనిపించడం ఇష్టం. కానీ సదరు దర్శక,నిర్మాతలు నన్ను విగ్‌తో నటించమని ఇబ్బంది పెట్టారు. అందుకే ఆ సినిమాలను వదిలేయాల్సి వచ్చింది. నన్ను నాలా చూపించిన సినిమాలే చేశా.' అంటూ చెప్పుకొచ్చారు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప–2' గురించి మాట్లాడుతూ 'అల్లు అర్జున్ పాత్రకు ధీటుగా నా పాత్రను మలిచారు సుకుమార్. ఈ సినిమాలో నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పుకున్నా. తెలుగు నేర్చుకోవడం కాస్త కష్టమైంది. అయినా కసితో నేర్చుకొని డబ్బింగ్ చెప్పా.' అని తెలిపారు ఫహాద్ ఫాజిల్.



## నియంత రాజ్యం

కన్నడ అగ్ర నటుడు ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న పీరియాడిక్ ఫాంటసీ చిత్రం 'యూఐ'. జి.మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మాతలు. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం గ్లింప్స్‌ను విడుదల చేశారు. 2040లో కథ జరుగుతున్నట్లు గ్లింప్స్‌లో చూపించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధం వల్ల సమాజంలో ఓ ఘర్షణాపూరితమైన వాతావరణం ఏర్పడుతుంది. ఈ అస్తవ్యస్త పరిస్థితుల్లో ఎంట్రీ ఇచ్చిన హీరో ఉపేంద్ర నియంతగా కనిపించారు. ఏమాత్రం జాలి, దయ లేకుండా వ్యవహరిస్తూ ప్రజల్ని తన నియంత్రణలో ఉంచుకునే వ్యక్తిగా ఆయన పాత్ర సాగింది. విజువల్స్, అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలిచింది. రీష్మా నానయ్య, మురళీశర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య తదితరులు ఈ చిత్రలో నటించారు.



## పరమశివుడి ఆరాధనలో..

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా పుట్టినరోజును పురస్కరించుకొని ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో వారిద్దరూ గిరిజన వేషధారణలో కనిపిస్తున్నారు. శ్రీకాళహస్తి పురాణ కథ ప్రాముఖ్యతను చాటిచెప్పే పాటలో పిల్లలిద్దరూ కనిపిస్తారని చిత్ర బృందం పేర్కొంది. 'పాట పాడినా, నృత్యం చేసినా, ఇది శివుడి కోసం' అని ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంచు విష్ణు ఓ పోస్ట్ చేశారు. 'ఈ క్షణం నా హృదయం గర్వంతో ఉప్పొంగిపోతున్నది. నా చిన్ని తల్లులు తెరపై సృష్టించే మ్యాజిక్‌ను చూసేందుకు నేను ఎంతగానో ఎదరుచూస్తున్నా' అని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్న 'కన్నప్ప' చిత్రంలో మోహన్‌లాల్, శరత్‌కుమార్, మోహన్‌బాబు, అక్షయ్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం వంటి అగ్ర నటులు భాగమవుతున్న విషయం తెలిసిందే.